

**భక్తుడు :** గురువుగారూ! ఇంతకుముందు మీరు టిఎస్ ఇలియట్ రచించిన కవితలోని హాలోమెన్ గురించి మాట్లాడుతున్నపుడు డొల్లతనానికి, శూన్యానికి మధ్య తేడా నాకు అర్థం కాలేదు, ఆ కవితలో ఇలియట్ ప్రస్తావించిన ఆ డొల్లతనానికి (హాలోనెస్‌కి), బాబా అనుగ్రహం మనలో ప్రవేశించడానికి ఉండవలసిన ఖాళీకి మధ్యన గల తేడా ఏమిటి?

**గురువుగారు :** ఖాళీగా ఉండటమంటే లోపలేమీ లేకపోవడం, అక్కడ అనుకూలమైనదీ ఉండదు, ప్రతికూలమైనదీ ఉండదు. మన పరిమితమైన వ్యక్తిత్వం గురించిగానీ, పరిమితమైన అస్తిత్వం గురించిగానీ కనీసం ఎరుక కూడా ఉండదు, ఒక విధమైన శూన్యం ఉంటుంది. నిజానికి అలా ఉండటం మంచిది. టి.ఎస్.ఇలియట్ ప్రస్తావిస్తున్నది దాని గురించి కాదు. ఆయన గాంభీర్యత లేని డొల్లతనం గురించి మాట్లాడుతున్నాడు. "మనం డొల్లమనుషులం". అంటే మిడిమిడి జ్ఞానపు మాటలతో, అర్థం లేని చేతలతో లోపల నిజమైనది ఏదీ లేకపోయినప్పటికీ మన అల్పమైన అహాన్ని సజీవంగా ఉంచుకోవడానికి ఏదో మాట్లాడుతూ, మరేదో చేస్తూ ఉండటం - అదీ డొల్లతనమంటే. దీనినే తరువాత పంక్తిలో ఆయన వివరిస్తాడు. "మనం చెత్తతో దట్టంగా కూరబడిన మనుషులం. ఇటువంటి మనిషి పొలాలలో పక్షులను తరమడానికి పెట్టే దిష్టిబొమ్మలాంటివాడు. ఆ దిష్టిబొమ్మ కోపంగా కనిపిస్తుంది కానీ దానికి ఎటువంటి భావావేశాలూ ఉండవు. మనుషులు అలాంటి దిష్టిబొమ్మల్లాగా నటిస్తున్నారు" అంటాడు ఇలియట్.





శ్రీసచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహరాజ్ కీ జై!
సద్గురు శ్రీసాయినాథుని శరద్బాబూజీ కీ జై!

# గురుకృప

సరిదిద్దే జీవన స్వరం - అవ్యాజ ప్రేమవరం

జన్మదినోత్సవ సంచిక

# హ్యాపీగా... ఆనందంగా... ఉండండి... బాబా చూసుకుంటారు.



ఆధ్యాత్మికత అంటే మనకు ఒక క్లారిటీ ఉండాలి. ఎందుకో తెలియదు. మనకు అన్నీ ఉన్నాయి. ఇప్పుడు ఇక్కడ ఉండేటటువంటి వాళ్లందరికీ అన్నీ ఉన్నాయి. లేదు అని చెప్పుకునేదానికి పెద్దగా ఏమీ లేవు. తినడానికి తిండి ఉంది, మంచి ఇళ్ళు ఉన్నాయి, కానీ ఏదో చేయాలనే ఆశ ఉంది. వాటిని పొందినా, ఇంకా ఏదో పొందలేదు అన్న ఏదో తెలియని వెలితి ఉంది మనలో. శాంతి లేదు, ఆనందంగా ఉండలేకపోతున్నాము. ఆనందంగా ఎప్పుడన్నా ఉన్నా ఏదో ఒక సమస్య తెచ్చి పెట్టుకొని మళ్ళీ దాన్ని చంపుకుంటున్నాము. మనం ఆ దుఃఖాన్ని పోగొట్టుకోవడానికోసం ఇక్కడ కూర్చోనున్నాము.

**గురుబంధువు :** అది పోవాలంటే ఏం చేయాలి సార్?

**గురువుగారు :** అది పోవాలంటే మన అవగాహన పెరగాలి. జీవితం పట్ల, మన పట్ల–మన అవగాహన మారాలి. మన దృక్పథం మారాలి. ఈ మార్చేదానికోసంగానే బాబా ఉన్నారు. ఆయన మహిమ ఆయన తపఃశక్తిని ఉపయోగపెట్టి మన జీవితంలో రకరకాలైనటువంటి అనుభవాలు ఇస్తారు. ఆ అనుభవాల ద్వారా మనలో ఉండే దృక్పథం మారుతుంది. బాబా ఉన్నారు, ఆయన చూసుకుంటారు అనుకున్నపుడు ఆ ఉండేటువంటి శాంతి, ఆ ఆనందం, సెన్స్ఆఫ్‌సెక్యూరిటీ వల్ల ఆ వెలితి తగ్గుతూ వస్తుంది. ఈ వెలితి ఎప్పుడైతే తగ్గిందో మన జీవితం పట్ల సరిగ్గా సత్యంగా చూడగలిగేటటువంటి కెపాసిటీ పెరుగుతుంది. ఇంతకు మించి వేరే ఎరీనాలోకి పోదు.

దేన్ని అయినా సరే ఇప్పుడు నేను చెప్పినటువంటి ఈ ప్రిన్సిపుల్‌కు లింక్ చేసుకుంటూ ఉండండి. మనం చేసేటటువంటి పనిగాని, ఆధ్యాత్మికత పేరుతోగాని, బాబా పేరుతోగాని, ఇంకోదానితోగాని మనం చేసేటటువంటిది దీనికి క్యాటర్ అవుతోందా? లేదా? దీనికి లింక్ అవుతుందా? లేదా? అని చూసుకున్నంత కాలం మనలో ఉండే ఆధ్యాత్మికత అనేటువంటి ఆ స్పార్క్ అట్లానే మెయింటెన్ అవుతుంది. లేకపోతే బూడిదలో కలిసిపోతుంది. ఈ ఆచార వ్యవహారాలు, ఈ డంభాచారాలు వీటిల్లో పడిపోతాం. వాస్తు, జ్యోతిష్యం, రాళ్ళు, రప్పలు, శాంతులు... శాంతి (మనసు) ఇక్కడ కావాలి.

రేపు రిటైర్ అయిపోయిన తరువాత ఏం చేయాలా అని ఈ రోజు నుంచే ఆలోచన. ఒకవైపు సత్సంగాల్లో వింటున్నాం. బాబా ఉన్నారు మన జీవితాన్ని చూసుకోవడానికి అని. అప్పుడు మన సెక్యూరిటీ ఎట్లా? కాబట్టి ఈరోజు నుంచే ఏదో ఒక వ్యాపారం చూసుకుంటే కదా మనం. అంటే బాబా చూసుకుంటారు, ఈ లోపల మన మనసును బాబావైపు పెడదాము, ఆ వ్యాపకాల్లో మన మనసును పెట్టుకుందాము అనేటువంటి తపన తగ్గిపోతుంది. చిన్న చిన్న వాటికే వర్రీ అయిపోతున్నాము. వర్రీలు పెరుగుతాయి, తగ్గవు. దానికేం అనుమానం అక్కర్లేదు. ఎందుకంటే రియాక్షన్ ఎక్కడ ఉంది?



బాబా ఆ అనుభవాలుగాని, ఆ రక్షణగాని ఎందుకిచ్చారు? మనలో ఆ దృక్పథం మారాలి. అరే, నేను అంతే ఇమ్మెచ్యూర్‌గా ఉండేటప్పుడే నాకు అంత ఇచ్చారు. ఇప్పుడు ఆయన లేరా చూసుకోవడానికి. నేను ఎవ్వరికీ ఆస్తిపాస్తుల్ని మిగతావన్నీ వదులుకోమని చెప్పడం లేదు. అవసరం లేదు. తాపత్రయం వద్దు అంటున్నాను. దానికోసం ప్రయత్నం చేయండి. ఎంతవరకు చేయాలో అంతవరకు చేద్దాము.డబ్బులు సంపాదించడం తప్పేంకాదు, పాపం ఏం కాదు. డబ్బులు ఇస్తారు బాబా. అన్నింటికంటే తేలికగా ఆయన ఇచ్చేది డబ్బులే. కొంచెం ఆత్మజ్ఞానం అడిగితే తటపటాయిస్తారేమోగానీ, కొంచెం కష్టంరా నాయనా, నన్ను ఇబ్బంది పెట్టొద్దు అని అంటారుగానీ, డబ్బులు అంటే అట్లా విసిరేస్తారు. ఆయనకేం డబ్బులు ఇవ్వడానికి ఇబ్బంది లేదు. తాపత్రయం వద్దు, వర్రీ వద్దు, టెన్షన్ వద్దు. ఆ టెన్షన్ పడుతున్నంతకాలం ఏ టెన్షన్స్, ఏ అసంతృప్తిని, ఏ దుఃఖాన్ని పోగొట్టుకోవడానికి మనం ఇక్కడకు వచ్చామో అది మనం సాధించలేకపోతున్నాం. హ్యాపీగా, ఆనందంగా ఉండండి. బాబా చూసుకుంటారు. మనం చేయాల్సింది బాధ్యతగా మనం చెయ్యాలి. చెయ్యొద్దని నేను చెప్పడం లేదు. అంతా వదిలిపెట్టి మనం ఏమీ చెయ్యకుండా గమ్మున, సోంబేరితనంగా కూడా ఉండొద్దు. ఎందుకంటే పూర్తిగా బాబా మీద భారం వేసి బాబా స్మరణలో ఉండే స్థితి కూడా మనకు లేదు.

మనకు ఫలానిది కావాలి. అది బాబా ద్వారా వస్తుంది అనేటువంటి అవేర్‌నెస్‌లో ఉన్నాము. అది వద్దు అనేటువంటి అవేర్‌నెస్ ఇంకా మనకు రాలేదు. నాకు ఈ తాపత్రయాలంతా వద్దు. నాకు ఈ సంసారం వద్దు, డబ్బులు వద్దు అనే స్థితి వచ్చిన రోజున పరిస్థితి వేరే. నాకు ఇవన్నీ కావాలి, నాకు కోరికలు ఉన్నాయి. బుద్ధుడు చెప్పినట్లుగా, "కోరికలే దుఃఖానికి మూలం. కోరికలను జయిస్తే నీకు నిర్వాణం వస్తుంది" అని నేను చెప్పడం లేదు. కోరికలు ఉన్నాయి, ఉంచుకోండి. కోరికలు తీరేదానికి బాబా మీద ఆధారపడండి అని నేను చెప్తున్నాను. అది నేను చెప్పే ఆ కోరికలు తీరడం ద్వారా వచ్చేటువంటి ఆనందాన్ని అనుభవించండి. నేను ఇందాకటి నుంచి చెప్తుండేది ఒకటే. ఈ ప్రిన్సిపుల్‌ను దృష్టిలో పెట్టుకోండి. ఆ స్పార్క్ పోగొట్టుకోకండి. లేకపోతే బూడిదే మిగులుతుంది అని నేను చెప్పిన కారణం. తర్వాత తర్వాత స్పార్క్ అనేది కిల్ అయిపోతుంది.

– శ్రీబాబూజీ

ఆరాధన గురించి మరో సందర్భంలో కేశవ్, తదితర బ్రహ్మసమాజస్థులకు శ్రీరామకృష్ణులు ఇలా చెప్పారు, "ఆయన శక్తులను ఎందుకు అంతగా మీకు వర్ణిస్తారు? తండ్రి ముందు పిల్లవాడు కూర్చుని, నా తండ్రికి ఎన్ని ఇళ్ళున్నాయి, ఎన్ని గుర్రాలున్నాయి, ఎన్ని ఆవులున్నాయి, ఎన్ని తోటలున్నాయి అని ఆలోచిస్తాడా? లేదా తండ్రి తనపట్ల ఎంత ప్రేమగా ఉంటున్నాడో, తననెంత ఆప్యాయంగా చూసుకొంటున్నాడో అని ఆలోచిస్తాడా? తండ్రి తన పిల్లవాడికి తిండి, బట్ట లోటు లేకుండా చూస్తాడు. అయితే ఏమిటి? మనం, నిజానికి ఆయన బిడ్డలం, అవన్నీ ఆయన మనకు సమకూరుస్తే, దానిని గురించి ఎందుకింత ఆర్భాటం? అలా ఆలోచించడానికి బదులుగా నిజమైన భక్తుడు ప్రేమతో ఆయనను తన సొంతం చేసుకోవాలి. తన ప్రార్థనలను ఈడేర్చమని, ఆయన దర్శనప్రాప్తి కలిగించమని వేధించాలి, సాధికారంతో అడగాలి. ఆయన శక్తుల గురించి ఆలోచించేకొద్దీ, తన ప్రార్థనలను ఈడేర్చమని సాధికారంతో అడగలేడు. ఆయన ఘనత గురించిన ఆలోచనే, ఆయనకూ భక్తుడికీ మధ్య ఎంతో అంతరాన్ని కల్పిస్తుంది. నీ సొంత మనిషిగా ఆయనను భావించు. అటువంటప్పుడు మాత్రమే ఆయన సాక్షాత్కారం లభిస్తుంది." – ***"రామకృష్ణ సప్రామాణిక గాథ" నుండి సంగ్రహణ***

### మానవత్వాన్ని మించింది కాదు మతం

ఇనుపతెర వెనుకనుంచి వచ్చిన రష్యాదేశ విద్వాంసులు డాక్టర్ తులయేవ్ వారికి మతం మానవులకవసరం అనిగాని, మతం వల్ల మానవులు బాగుపడతారనిగాని బొత్తిగా నమ్మకం లేదు. స్వామివారిని దర్శించినపుడు ఆ ప్రశ్న అడిగారు వారు. "ఒక మనిషికి మతం మీద నమ్మకం లేదనుకోండి. చర్చికిగాని, దేవాలయానికిగాని వెళ్ళడనుకోండి. ఏ ఆచారకాండనూ పాటించడనుకోండి. ఏ విధమైన మతసిద్ధాంతాలనూ లక్ష్యపెట్టడనుకోండి. అయినా జీవితమంతా మంచిని గురించే ఆలోచిస్తూ, మంచిపనులే చేస్తూ పోతే అతడికి ముక్తి కలుగుతుందా" అని.

**అపుడు స్వామివారు కొన్ని నిమిషాలు కళ్ళు మూసుకొని ధ్యానస్థితిలో ఉండిపోయారు. వారు ధ్యానంలో ఉన్నంతసేపూ పరిసరాలు అతిలోకమైన ప్రశాంతిలో మునిగిపోయాయి. స్వామివారు మెల్లగా దృఢంగా "కలుగుతుంది" అన్నారు. ఈ మాటను చరిత్రలో ఎంతమంది మతాచార్యులు అన్నారో వెదకి చూడండి! ప్రపంచంలోని ఎంతమంది మతాచార్యులు అనగలరో కూడా ఆలోచించి చూడండి. అన్ని మతాలకు మౌలికమైన ఈ మాట, అన్ని మతాలకూ అతీతమైన ఈ మాట, అన్ని మతాలనూ కౌగిలించుకోగల ఈ మాట ఎంత మానవీయమో అనుభవంలోకి తెచ్చుకు చూడండి. మౌలికంగా మానవత్వాన్ని మించిన మతం లేదని వారికి తెలుసు. అందుకే వారి అస్తిత్వం పరమ కరుణాపూర్ణం అయిపోయింది.**

– కంచి పరమాచార్య వైభవం

**మానవత్వాన్ని మించింది కాదు జ్ఞానం – శ్రీబాబూజీ**

స్వధర్మాచరణే శ్రేయోదాయకం.



సంపుటి : 22
సంచిక : 1

జనవరి 1
2019

గురుకృప



# సాయివంటి దైవంబు లేడోయి... లేడోయి...

ప్రజలందరి నోట సాయినామం పలకాలి!
సర్వత్రా సాయిరూపం రంజిల్లాలి!
ముజ్జగాలు సాయి మహిమతో ముప్పిరిగొనాలి!
సాయిపద రవళులు మన హృదయకుహరంలోని నిశ్శబ్దనిశీథిలో
ప్రతిధ్వనించాలి. ప్రణవనాద వీచికల్లా సాయిజ్ఞానసౌరభాలు
సర్వత్రా వ్యాపించాలి. ఆ సుజ్ఞానసౌరభాల ఆస్వాదనలో
మన మనసులు మత్తెక్కాలి!
సాయి ప్రేమామృతధారలు అంతటా నిరంతరం వర్షించాలి!
ఆ ప్రేమామృతధారలలో తడుస్తూ, ఆ జ్ఞానసౌరభాల మత్తులో
ఆనందంగా నర్తిస్తూ 'సాయివంటి దైవంబు లేడోయి లేడోయి!'
అని అందరూ ఏకకంఠంతో గానం చేయాలి!
అదే నా ఆశ, ఆశయం, ఆకాంక్ష! అదొక మధురస్వప్నం.
ఆ స్వప్నసాఫల్యం కోసం శ్రీసాయినాథుని అనన్యప్రేమతో ఆర్ద్రతతో
ప్రార్థించడమే మనం చేయగలిగింది, చేయవలసింది.

**– శ్రీబాబూజీ**

## లోపలి పేజీలలో

4 **గురుః పితా గురుర్మాతా** – గురుకృప
7 **సత్యవాక్కు** –పార్థసారథి ప్రవచనాలు
10 **పరమాచార్య ఇచ్చిన భరణం** 'కంచి మహనిన్ కరునై ఉళ్ళమ్' నుండి
11 **విశ్వసించిన వారికి విశ్వమంత** – భీమిలి'రాజు'
19 **పని – ప్రేమకు ఓ చక్కని వ్యక్తీకరణ** –శరశ్చంద్రికలు
24 **గురుకృపాలహరి** – గురుకృప



నిర్వహణ : ***గురూజీ ఆశీస్సులతో – గురుబంధువులు***

**GURUKRUPA**
Printed at : Ramakrishna Printers, Visakhapatnam. Web : www.gurukrupa.info

## గురుఃపితా గురుర్మాతా గురుర్దైవం గురుర్గతిః

మనుష్యకోటికి తరించే స్థితినివ్వగల ఏకైకపథం – సద్గురుపథం. 'ఆనంద'మే చరమస్థితి అయ్యేనాడు ఆ ఆనందతీరాలను చేర్చగలిగిన ఏకైకవ్యక్తి – గురువు. అందుకే గురువు లాలించే తల్లి అవుతూనే నేర్పించే తండ్రిగానూ వెలుగొందాడు. తల్లిదండ్రులు ప్రేగుతెంచుకున్న, పంచుకున్న బంధంతో జన్మకు పరిమితమయితే అన్ని జన్మల్లోనూ తోడుగా నిలిచి దైవమై, కడకు తానే 'గతి' అయ్యాడు గురువు – అందుకే 'గురుబినా గతి నహీ' అన్నారు అనుభవజ్ఞులు. తల్లిదండ్రులు తమ పాత్రను పోషిస్తారు. బిడ్డలు సన్మార్గంలో నడిచి, సత్యసంధులు అయితే పరవశిస్తారు–లేకపోతే దారిచూప యత్నిస్తారు. గురువు ఆ బిడ్డను అన్నివిధాలా మార్గంలోకి తెచ్చి, ఈ జన్మకు పరిమితం కాక 'చివరికంటా గమ్యం చేరుస్తాడు'. ఆ గమ్యం చేర్చే క్రమంలో బిడ్డవేసే తప్పటడుగులు తనకు పట్టవు. వడివడిగా వేసే తన అడుగులతో ఎప్పుడెప్పుడు తన ఒడిలో చేర్చుకుందామా అన్నదే ద్వారం దగ్గర ఎదురుచూసే ద్వారకామాయి తపన.

***గురువుతో చెలిమి – జన్మ జన్మల కలిమి :***

"శ్యామా! 72 జన్మల నుంచి నీతోనే ఉన్నాను" "నా భక్తుడు ఎంత దూరాన ఉన్నా– పిచ్చుక కాలికి దారం కట్టి లాక్కొన్నట్లు – రకరకాల మిషల మీద నేనే వారిని నా దగ్గరకు రప్పించుకుంటాను. ఎవరూ వారంతటవారుగా నా దగ్గరకు రారు" అన్నారు శ్రీసాయి. జన్మజన్మల నుండి తోడుగా నిలుస్తున్నాడు, నడిపిస్తున్నాడు. మనం వారిని గురువుగా స్వీకరిస్తున్నామా? తానే వెదికి పట్టుకొని మరీ తన చెంతకు చేర్చుకుంటున్నాడా? 'మిష'తో చేర్చుకుంటున్నాడు–ఆకర్షణతో తనతోనే కట్టి పడేసుకుంటున్నాడు. అడిగినవీ, అడగనివీ ఇచ్చి ఆదుకుంటున్నాడు–గురువు. పైథాగరస్ అనే మహాత్ముడు ఎన్నో కఠిన సాధనల అనంతరం ఉన్నతస్థితికి ఎదుగుతాడు. సమాజం మొత్తం వారికి ఎంతో గౌరవ మర్యాదలిస్తుంది. ఒకనాడు ఉన్నట్లుండి ఒక క్రీడాస్థలానికి వెళతాడు. అక్కడ ఉన్న క్రీడాకారుని దగ్గరకు వెళ్ళి "నేను నీకు శిక్షణ ఇస్తాను–నాతో వస్తావా?" అని అడిగి శిక్షణతో అతనిని ఉన్నతుడిని చేస్తాడు. గురువే మన దగ్గరకు వస్తున్నాడు–మనం గమనించుకోవట్లేదంతే! దాగుడుమూతలు ఆడే అమ్మ – బిడ్డకు దొరికిపోయి–ఓడిపోయి మరీ బిడ్డను ఎలా గెలిపిస్తుందో, గురువూ అంతే! కావాల్సింది కేవలం ఆ ఎరుక – వారి అవ్యాజప్రేమతో మన చెంతకే ఆయన వచ్చి, గమ్యం చేర్చే ప్రయత్నం చేస్తున్నారని.









తెలిసిందల్లా అనుగ్రహించడము, ఆశీర్వదించడము. మనందరకు గురువే గతి – ప్రగతి. గురుచరణాలలోనే లభించగలదు తారణస్థితి. సద్గురు చరణం శరణం – శుభం భవతు.

**– గురుకృప**

## మనస్సనే కోతి – మహాత్ముల హాస్యోక్తుల రీతి

"వారి ఉపాసనను తిలకించడానికి కేశవ్ ఇంటికి వెళ్ళాను. భగవంతుని దివ్యశక్తులను చాలాసేపు స్తుతించిన తరువాత, పురోహితుడు "భగవంతుడిని ఇక ధ్యానిద్దాం" అని అన్నాడు. వాళ్ళు ఎంతసేపు ధ్యానం చేస్తారో అని ఆశ్చర్యపోయాను. కానీ రెండు నిమిషాలు కళ్ళు మూసుకున్నారో లేదో ధ్యానం పూర్తయిపోయింది. ఆ విధంగా ధ్యానించి, భగవంతుడిని సాక్షాత్కరించుకోగలరా? ధ్యానం చేస్తున్నపుడు వారందరి ముఖాలను పరిశీలించి చూసాను. ఆ తరువాత కేశవ్‌తో ఇలా చెప్పాను–"ధ్యానిస్తున్నపుడు మీ అందరినీ చూసాను. అపుడు నాకు ఏమనిపించిందో మీకు తెలుసా? దక్షిణేశ్వరంలో చెట్ల మీద ఒక్కొక్కప్పుడు కోతులు గుంపులు గుంపులుగా, అమాయకంగా పెద్దమనుషుల్లా కూర్చుని ఉంటాయి. కాని అవి అంత అమాయకమైనవేం కావు. అవి అలా కూర్చుని ఏ ఇంటి కప్పుల మీద సొరకాయలు, గుమ్మడికాయలు ఉన్నాయో అనీ, లేదా ఏ తోటలలో అరటిగెలలు లభిస్తాయో అనీ ఆలోచిస్తూ ఉంటాయి. కాసేపట్లో గావుకేకలేస్తూ చెట్ల నుండి తోటలోకి దూకి పళ్ళను, కాయగూరలను కడుపార మెక్కుతాయి. అనేకులు ఆ తీరులో ధ్యానం చేయడం నేను చూసాను". నా మాటలు విని వారంతా నవ్వుకున్నారు.

శ్రీరామకృష్ణులు మాకు కూడా ఆ విధంగా హాస్యోక్తులతో బోధించేవారు. ఒకరోజు వివేకానంద స్వామి ఆయన ముందు భక్తి గీతాలు ఆలపించడం మాకు గుర్తుంది. ఆ రోజులలో స్వామీజీ తరచు బ్రహ్మసమాజానికి వెళ్ళి అక్కడ ధ్యానం, ప్రార్థనలు రెండుపూటలా చేసేవారు. భక్తితో, ఏకాగ్రతతో అతడు బ్రహ్మం గురించిన, 'ఆ కళంకరహిత పురుషునిపై నీ మనస్సును కేంద్రీకరించు' అనే పాటను పాడసాగాడు. ఆ పాటలో, 'సదా ఆయనను ఆరాధించు, ఆయన సాక్షాత్కారానికై సదా పాటుపడు' అనే ఒక చరణం ఉంది. స్వామీజీ మనస్సులో ఈ మాటలు నాటుకుపోయేటట్లు చేయాలని హఠాత్తుగా శ్రీరామకృష్ణులు "కాదు, కాదు, ఆయనను రోజుకు రెండుసార్లు ఆరాధించు, ప్రార్థించు" అని చెప్పు. నువ్వు ఆచరించని దానిని పదే పదే ఎందుకు వ్యర్థంగా పలుకుతావు?" అని అన్నారు. అంతా పెద్దగా నవ్వారు. స్వామీజీ చిన్నబుచ్చుకున్నారు.



ప్రాచీన పురావస్తు విశేషాలు, కళాఖండాలు, వాటిని భద్రపరచవలసిన ఆవశ్యకాన్ని ప్రజలకు, అధికారులకు తెలియచెప్పి కార్యోన్ముఖులను చేసారు స్వామి. తర్వాత శ్రీరామానుజుల జన్మస్థలమైన శ్రీపెరంబుదూరుకు వేంచేసారు స్వామి. **నదీమతల్లులన్నీ సాగరుని చేరినట్లు–అన్ని మతాల చరమస్థితి భగవంతుని చేరుకోవడమేనని, ఆ ప్రయాణంలో ఎట్టి స్పర్థకు తావులేదని వారు చేసిన ప్రసంగం ఆనాటి జాతీయ, అంతర్జాతీయ పత్రికలలో పతాక శీర్షికలుగా ప్రచురింపబడినది.**

చెంగల్పట్టు జిల్లాలో యాత్ర ముగిసాక స్వామివారు చిత్తూరు జిల్లాలో విజయం చేసారు. వేలాది పురజనులు స్వామి దర్శనం కోసం ఊరి బయట వేచి చూసి స్వామివారిని ఏనుగుదంతంతో చేసిన పల్లకీలో ఊరేగింపుగా ఒక ఉత్సవంలా స్వాగతం పలికారు. అగస్తీశ్వర ఆలయం ముందు ఏర్పాటు చేసిన వ్యాసమండపంలో పూజకు ఏర్పాట్లు చేయబడ్డాయి. పూర్ణకుంభంతో ఆలయ అధికార, అనధికారులు స్వాగతం పలుకగా మూడుగంటలపాటు స్వామిదర్శనానికై వేచి చూసిన భక్తజనులు పరమాచార్యుల దర్శనంలో పరవశానందభరితులయ్యారు. స్వామివారి చాతుర్మాస్యం చిత్తూరులోనే జరిగింది. రెండునెలలపాటు స్వామి చిత్తూరులోనే ఉన్నారు.

కాట్పాడి, వెల్లూరు మీదుగా సాగిన పరమాచార్యుల యాత్ర ఆరణిలో విజయం చేసిన సమయంలో రెండు వందల మంది కాంగ్రెస్ వాలంటీర్లు స్వామి దర్శనం కోసం అభ్యర్థించారు. విన్నపం చేసుకున్నారు. స్వాతంత్రోద్యమం ఉచ్ఛస్థితిలో సాగుతున్న రోజులవి. కాంగ్రెస్ వాలంటీర్లకు ఎవరు ఆశ్రయమిచ్చినా సరే వారిపై బ్రిటీష్ గవర్నమెంట్ చాలా కఠిన చర్యలు తీసుకుంటున్న రోజులవి. మఠవాసులు ఇబ్బందిగానే పరమాచార్యులకు వాలంటీర్ల దర్శన అభ్యర్ధనను విన్నవించారు. ఆశ్రయించిన ప్రతీజీవికి స్వాంతనను చేకూర్చు అభయస్వరూపులు కదా! అడిగిందే తడవుగా "ముందు వారిని చంద్రమౌళీశ్వరుని–'అమ్మ'ను దర్శించుకొమ్మని తెలపండి" అని చెప్పి ప్రతీవారిని విడివిడిగా కలసి, తీర్థప్రసాదాలను ప్రసాదించి, వారి ఈప్సితాలకు ఆశీర్వచనాలు పలికి భోజనాన్ని కూడా పెట్టి పంపారు స్వామి. మఠం వ్యవహారాలలో ఏ మాత్రము కలుగచేసుకోలేదు బ్రిటీష్ ప్రభుత్వం.

"సముద్ధారణార్థం కలౌ సంభవంతం" అన్నారు కదా దాసగణు. గురుస్వరూపం ఏ జీవిలోనూ భేధభావాన్ని చూడదు. జాతి, కులం, ప్రాంతీయత, లింగము, వీటితో దేనితోనూ పనిలేదు. సర్వజీవ సముద్ధరణకై ఈ అవనిలో విజయం చేసిన విశ్వాత్మ స్వరూపులు సద్గురుచంద్రులు. గురువుకు



**_తనదే అయిన సృజన–గమ్యం చేర్చాలన్న తపన :_**

విలక్షణమైన ఈ సృష్టిలో తాను సృజించిన ప్రతిదీ విశిష్టమే, విశేషమే. అందమైన గులాబీ తనదే అయిన సృష్టే. అక్కడే ఉన్న ముల్లూ వారి సృష్టే. ఏ ఒక్క జీవినీ సర్వసమంగా సృష్టించని సర్వాంతర్యామిత్వం ఎలా సంభవమయింది? ప్రతీ జీవికి సంపూర్ణత్వానికి అవకాశం ఉందని తెలిపేందుకు సంకేతమా ఇది? ఆ సంపూర్ణత్వం అనుభవంలోనికి రావడానికే సద్గురువుగా అవతరించాడు దైవం. రాత్రి అయ్యింది, బాబా ముందు దీపం వెలిగిస్తున్నాడు బిడ్డ – "మనం లైట్ తీసేసే పడుకుంటాం కదా నాన్నా! ఎందుకు బాబాకు ఇబ్బందిగా" అంది తల్లి. "అమ్మా! బాగా చలిగా ఉంది కదా, బాబా దగ్గర వెచ్చగా ఉంటుందని" అన్నాడు బిడ్డ. ఇద్దరూ వారి వారి భావాల్లో సరిగ్గానే ఉన్నారు. ఎవరిది వారిదే అయిన ప్రేమకోణం–గురువే ప్రాణం. సత్సంగం, సత్పురుషుల జీవితచరిత్రలు, సాయిభక్తుల జీవితచిత్రణల అధ్యయనం, సాధ్యమైనంత మేర సమన్వయం, గురువునే కేంద్రంగా చేసుకుంటూ సాగిపోయే జీవిత విధానం, ఈ క్రమంలో విక్షేపానికి దారితీసే అంశాల వర్జన అత్యావశ్యకమని అర్థం చేసుకుంటే మనం గురువుగారిని ప్రేమించడమే కాదు – ఎదుటివారికి గురువుగారిపట్ల ఉన్న ప్రేమ మనకు అవగతమవుతుంది – ఎందుకంటే వారు కూడా గురువు యొక్క సృజనే కదా! అందుకే అన్నారేమో బాబా "ఎవరితోనూ పోటీవద్దు" అని. సర్వోన్నతమైనది శ్రీసాయిసృష్టి – ఏ ఒక్క కోణంలోనూ లోటుకు చోటు లేదు – అందుకే పూజ్య గురుదేవులు ఇలా చెప్పేవారు – "మన జీవితమనే గ్రంథాన్ని అర్థవంతంగా, రసవత్తరంగా చదువుకునేందుకు అవసరమైన అంశాలపై బాబా చెప్పక విడిచిన విషయం లేదు. శ్రీసాయిబోధ సమగ్రమైనదే, మన అవగాహనే సమగ్రం కావలసిఉంది" అని. సృష్టంతా వారి సృజనే అయితే, ఇక పోటీ ఎక్కడుంది? జీవితం అర్థవంతం కావట్లేదు, రసవత్తరం అవడం లేదు. అందుకే సమగ్ర స్వరూపం కానరావడం లేదు.

**_బిడ్డల ప్రగతి తనకు మోదం... పరిపూర్ణత్వమే వేదం :_**

గురువు ఒకతని వద్దకు వచ్చి "నాతో వస్తావా"? అని అడిగాడు. అతడు "అయ్యా! రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి నాది. నేను నిరుపేదను. నేను మీ చెంతన కూర్చుని మీరు చెప్పేది వింటూంటే నాకు భుక్తి సాగదు కదా!" అన్నాడు. "ప్రతీరోజు నువ్వు ఎంత సంపాదిస్తున్నావో అంత నేను నీకు భత్యంగా ఇస్తాను. కేవలం నా దగ్గర కూర్చుని నేను చెప్పేది వింటుండు" అని సెలవిచ్చాడు గురువు.

సరే ఏ పని చేయకుండానే నాకు నడిచిపోతుంది. వారు చెప్పేది ఈ చెవిన విని ఆ చెవిన వదిలేస్తే సరిపోతుంది అనుకొని, కష్టపడకుండా భుక్తి లభిస్తుందని గురువు పంచన చేరాడు ఆ వ్యక్తి.

మనందరం కూడా రకరకాల ఆలోచనలతో అలా చేరుకున్న వారమే కదా! గమనించుకుందాం. అతను కూడా గురువు దగ్గర చేరి రోజూ గురువు చెప్పేది వింటున్నాడు. ఏం పట్టించుకోవడం లేదు. మనసులో నిలుపుకోవడం లేదు అనుకుంటూ సాగిపోతున్నాడు. కాలం గడిచింది. ఆ వ్యక్తిలో మార్పును గమనించాడు గురువు. ప్రతీరోజు వచ్చినట్లే, ఆ రోజు కూడా శిష్యుడు గురువు వద్దకు వచ్చాడు. గురువుగారు నీరసంగా కనిపించారు. "అయ్యో! మీరెందుకిలా ఉన్నారు గురువుగారు?" అని అడిగాడు. "నాయనా! నేను, నీకు – నాకు ఇద్దరికీ సరిపడా సంపాదించలేకపోతున్నాను. ఇక మన శిక్షణ ఆపేద్దామని భావిస్తున్నాను" అని తెలిపాడు. అప్పటికే గురువు మాటల ఆంతర్యాన్ని, మాధుర్యాన్ని ఆస్వాదించిన శిష్యుడు – "గురుదేవా! మీరు అలా అనవద్దు, నాకు సగం భత్యమే ఇవ్వండి. కానీ నన్ను విడవద్దు" అని వేడుకున్నాడు. గురువు సాంగత్య ప్రభావంతో ప్రతీరోజూ ఆ సన్నిధిని విడవకుండా, తనలోని మార్పు తనకే తెలియకుండా సాగిపోయింది కాలం. ఒక సమయానికి గురువు "నాయనా! ఇక నేను విశ్రాంతి తీసుకుందాం అనుకుంటున్నాను. నీకు నేను ఏమీ ఇవ్వలేను" అని చెబితే శిష్యుడు కంటతడి పెట్టుకొని, "గురుదేవా! మీరు నాకేమీ ఇవ్వవద్దు. మీ కోసం, నాకోసం కూడా నేను ఇష్టంగా కష్టపడతాను – మీరు కేవలం నాకు మార్గదర్శనం చేయండి" అని వేడుకున్నాడు. సద్గురు చరణాలు చేరిన మనలో కూడా ఇలాంటి పరివర్తన అవసరం.మనలోనూ మార్పు వస్తోంది. గమనించుకోవడం లేదంతే! అవ్యాజమైన ఆ ప్రేమను గుర్తిస్తూ పోతే గురువు ఇవ్వాలనుకున్నది 'బండ్లకొద్దీ' తెచ్చుకోగలం.

***వెంటాడే అనుగ్రహం – అపార కరుణా విగ్రహం :***

మనల్ని చివరికంటా గమ్యం చేర్చడమే గురుచంద్రుని ప్రయత్నం. ఆ ప్రక్రియలో తాను మాత్రం విశ్రమించడం లేదు. అనుక్షణం అప్రమత్తుడై మనలో అవగాహనకై ప్రతీక్షణం తోడుగా నిలుస్తున్నాడు. వారి లీలా వినోదాల ద్వారా, అలతి అలతి పదాల ద్వారా చిన్న పిల్లలకు అక్షరాలు నేర్పినట్లు నేర్పిస్తూనే ఉన్నాడు. "సోమరితనం వద్దు. ఒక పని మొదలుపెడితే సంపూర్ణంగా చేయి... ఎవరితోనూ పంతాలకు, కీచులాటలకు పోవద్దు. ఎదుటివారి తప్పొప్పులు గురించి మాట్లాడవద్దు. పరనిందకు



తెరలుగా మానసంలో మెదలుతున్నాయి. ఎందరో, ఎందరెందరో కేవలం వారి చూపుకై పరితపించేవారు. వారి దర్శనసమయంలో కన్నులార్పకుండా, కనుల నింపుకునేవారు శ్రీవారిని. దేశవిదేశీయులెందరో ఆ పరమపురుషుని ప్రతి అడుగును అనుగమించేవారు. 'యత్రరామస్తత్రాయోధ్య' – 'శ్రీరాముడు ఎక్కడ ఉంటే అదే పవిత్ర అయోధ్య పట్టణ' మయినట్లు – మా గురుదేవులతోనే ఉండేవారు. భగవంతుడెక్కడ ఉన్నాడు అంటే భాగవతుల కళ్ళలో, మనసుల్లో అన్నట్లుండేది శ్రీవారితో గడిచిన ఆ వజ్రవసంతాలు. కొన్ని అనుభూతులు కళ్ళల్లో నీళ్ళు తెప్పించినా మనసును మాత్రం తేలికపరుస్తాయి. నా వంటి పతితాధములు ఎన్ని పదాల్లో వర్ణిస్తే చెప్పగలరు ఆ పరమాత్ముని పరమప్రేమ? మా జీవనగతికి, లోటుకు చోటులేని మా ఈ పరిస్థితికి మా గురుచంద్రులే దిగివచ్చిన కరుణాకృతి. గురువు గుర్తొస్తే మనసు చేసే పని కదా ఇది! మరలా మన 'కంచి' కథలోకి వెళ్దాం.

పీఠాధిపత్యం వహించిన తర్వాత మొట్టమొదటసారి 1931వ సం॥ జనవరి 25వ తేదీన స్వామివారు కాంచీపురం వేంచేసారు. ఈశ్వరుని పంచభూత క్షేత్రాలుగా భావించే తీరులో ఏకాంబరేశ్వరుని 'పృధ్వీ' క్షేత్రంగా భావిస్తారు. (చిదంబరం–ఆకాశం, శ్రీకాళహస్తి–వాయువు, జంబుకేశ్వరం–జలం, కాంచీపురం–పృధ్వీ, తిరువణ్ణామలై–అగ్ని) కంచిలోని కామాక్షి ఆలయం – క్షేత్రం మధ్యలో ఉంటుంది. కంచిలో ఎన్ని ఆలయాలున్నా ఒక్క కామాక్షి ఆలయంలోనే 'అమ్మవారి' స్వరూపం దర్శనమిస్తుంది. ఏ ఆలయ ఉత్సవం జరిగినా కామాక్షి ఆలయం చుట్టూ జరగడం ఆనవాయితీ. అన్ని ఆలయాల ముఖద్వారాలు కామాక్షి ఆలయాన్ని చూస్తూ ఉంటాయి. ఆదిశంకరులు కామాక్షి ఆలయంలో శ్రీచక్రప్రతిష్ఠ చేసి, సర్వజ్ఞపీఠాన్ని అధిరోహించి, ఇక్కడే సిద్ధిపొందారని ప్రతీతి. ఇక్కడ ఆదిశంకరుల విగ్రహం కూడా దర్శనమిస్తుంది.

పరమాచార్యులు తమ విజయయాత్రలో వేంచేసిన ఈ మధురక్షణాలను మహోత్సవంగా చేసుకున్నారు కాంచీపురజనులు. సుమారు ఒక నెలరోజులు పెరియ కాంచీపురంలో బస చేసారు స్వామి. ఏకాంబరేశ్వర, వరదరాజ స్వాములను తరచుగా, ప్రతిరోజూ కామాక్షి అమ్మను దర్శించేవారు స్వామి. ఆలయంలో దెబ్బతిన్న ప్రాంతాలను చూసి 90 సం॥ల క్రితం 64వ పీఠాధిపతులు చేసిన కుంభాభిషేకం తర్వాత, మరల స్వామి ఆ మహత్కార్యానికి పూనుకున్నారు. వారి పర్యవేక్షణలో ఎందరో ప్రఖ్యాత శిల్పులు, కళాకారులు పాల్గొని ధన్యతనొందారు. ఉత్రమేరూరులోని

ఆడంబరాలు, వాటిని పొందడానికై జీవితమంతా వ్యాపారదృష్టి – దానికై పరిశోధన... ఇదీ మా పయనం. ఇలాంటి ప్రశాంత వాతావరణం, పవిత్ర సద్గురు సన్నిధానం ఎలా లభిస్తుంది? మనశ్శాంతి లేనివానికి ఎన్ని ఉండి ఏం లాభం? విషయభోగాలకై పరుగులెత్తే మా జీవిత విధానానికి పాశవిక అంతమేగానీ, పారమార్థిక అంకమెక్కడిది? ఆధ్యాత్మికదృష్టి వలనగానీ అది సిద్ధించదని భారతీయుల వల్ల తెలిసి, అందుకై సద్గురు కృపాకటాక్ష వీక్షణమే ఏకైక మార్గమని తలచి సద్గురువును అన్వేషించుకుంటూ, శ్రీచరణుల చెంత చేరాను. ఇచ్చటి ప్రశాంత రమణీయ వాతావరణము, నిరాడంబర తేజో స్వరూపము అయిన శ్రీవారి వదనము నన్ను కట్టిపడేసాయి. మూర్తీభవించిన ధర్మస్వరూపమయిన స్వామివారి గంభీర మౌనముద్రే నాకు తత్త్వబోధన చేసి, నన్ను సముద్ధరించగలదు. నాకది చాలు – వేరే ఉపదేశాలతో నాకు పనిలేదు. వారి అనుగ్రహ వీక్షణానికై ఎదురుచూస్తూ ఉంటాను" అంటూ భావోద్వేగంతో మాట్లాడుతూ ఉంటే అతని కనులు చెమర్చడం చూసారు హరిసాంబశివశాస్త్రి. వారున్న వారం రోజులు ఆ పాశ్చాత్యుని దినచర్యను గమనిస్తే – ప్రతిదినం వేకువనే లేచి ఆ పర్ణకుటీరం చుట్టూ మూడు ప్రదక్షిణలు చేసి అక్కడున్న చెట్టు నీడన కూర్చొనేవారు. ఎవ్వరితోనూ మాట్లాడని మౌనం. శ్రీచరణులు ఎప్పుడెప్పుడు బయటకొస్తారా అన్న నిరీక్షణ. వారు వెలుపలికి రాగానే లేచి నమస్కారం చేసి తదేక దృష్టితో వారిని దర్శించుకోవడం. స్వామిని సమీపించి ఏమీ అడిగేవాడు కాదు. **నిరంతరం అతని చూపు పర్ణశాలవైపు–అందువసించే పరిపూర్ణ ప్రేమస్వరూపులకై ఎదురుచూపు. అదే ధ్యానం – అదే తపం.** ఏ దిక్కు నుండి వస్తే ఏమి? గురువే దిక్కు అని తెలుసుకున్నాడు. ఏ కులమైతే ఏమి? ఏ జాతి వాడైతే ఏమి? అన్నమయ్య అన్నట్లు "ఏ కులజుడైననేమి, యెవ్వడైననేమి, ఆకడ నాతడే హరినెరిగినవాడు" గురువే హరి అన్న సత్యం తెలుసుకున్నాడు. ఆ ఆనందస్వరూపం చాలు తనను కడతేర్చడానికి అని మనసున నిలుపుకున్నాడు. విజ్ఞానానికి, విజ్ఞతలకు, విచక్షణకు అందేదా గురుస్వరూప అభిలాష, ఎటువంటి బంధమూ లేని ఆ రూపం ఎందుకు మనల్ని కట్టిపడేస్తోంది? రక్తసంబంధం లేని ఆ స్వరూపం అనంతమైన శాంతిని, అఖండమైన స్థైర్యాన్ని ఎలా ఇవ్వగలుగుతోంది? అనుభూతి లేని ప్రపంచం నిన్ను – అది మానసిక దౌర్బల్యం అని కూడా అనవచ్చు. తోచినవారు తోచినట్లు మాట్లాడవచ్చు. కానీ సత్యం మాత్రం ఆ ఇద్దరు ప్రేమికులకు మాత్రమే తెలుసు. బిడ్డను ఒడిలోకి తీసుకోవాలన్న తల్లిప్రేమ – ఎప్పుడెప్పుడు ఆ తల్లి ఒడి చేరతానని బిడ్డ తాపత్రయం. మా గురుదేవుల లీలావినోదాలు తెరలు





దిగవద్దు" ఇలాంటి చిన్న చిన్న అంశాలు..క్షమించాలి... జీవితంలో సమూల మార్పుకు దారితీసే వ్యక్తిత్వానికి అలతి మాటల్లో సద్గురువు చేస్తున్న అత్యున్నత సందేశం ఇది! ఎన్నడూ వారివైపు నుంచి ఆలస్యానికి తావు లేదు. తిరస్కారం అసలే లేదు. తెలిసి తప్పటడుగులు వేసి ఇబ్బంది పడే క్షణాన కూడా మనం 'శిక్ష'గా భావించి పొరబడతామేమో! ఆయన దానిని 'శిక్షణ' అంటున్నా నిజానికి అదే మనల్ని సదా కాచే 'రక్షణ'. సర్వకాల సర్వావస్థల యందు వారి అనుగ్రహ నయనాలలో 'పర్యవేక్షణ'. మన మార్పుకై వారి 'నిరీక్షణ'. మారాలని తపించి, మనం వారి వైపుగా వేసే ఒక్క అడుగే నిజమైన 'దక్షిణ'.

***– గురుకృప***

## సత్యవాక్కు

సత్యం చెప్పడమంటే నిజాయితీతో ప్రవర్తించడం. ఉన్నది ఉన్నట్లుగా తెలియచేయడం. మంచివాడు అబద్ధాలు చెప్పడు. మోసానికి పాల్పడడు. మామూలుగా నిర్బంధానికి గురయ్యో, రాగద్వేషాలకు లొంగో, భయపడో పరులు అబద్ధాలు చెప్తారు. కానీ సత్యవ్రతుడు అలాంటి అవరోధాలను జయిస్తాడు. అతనికి సచ్ఛీలం ముఖ్యం. నీతికి కట్టుబడి ఉండటం ప్రధానం. చాలామందిలో కపటం, రెండు నాల్కుల ధోరణి ఉంటుంది. ఇలాంటివాళ్ళు తమ లాభం కొరకు తోటివారిని మోసగిస్తారు. స్వార్థబుద్ధితో ఇతరుల సొమ్ము కొట్టేస్తారు. కానీ సత్యప్రీతి కలవాడు ఇతరులకు దక్కవలసింది తాను అపహరించడు. ఎవరికి ముట్టవలసింది వారికి ముట్టేలా చూస్తాడు.

గాంధీగారు సత్యమే భగవంతుడు అన్నారు. సత్యవంతుని హృదయంలో భగవంతుడు నివసిస్తాడు అన్నాడు నానక్. మామూలు దీపాలు దీపాలు కావు. సత్యదీపమొక్కటే నిజమైన దీపం అన్నాడు తిరువళ్ళువర్.

ఒక బ్రాహ్మణ పండితుడు ఉండేవాడు. అతని కుమారుడు ఓ రైతు కుమార్తెను ప్రేమించాడు. కానీ శూద్రబాలికను వివాహమాడటానికి తండ్రి అంగీకరించడేమోనన్న భయంతో అతడు తండ్రికి వధువుది బ్రాహ్మణ కులమేనని చెప్పాడు. కానీ ఆ బాలిక అతనితో 'అయ్యా! మీ అబ్బాయి చెప్పింది నిజంకాదు. నేను శూద్రకులంలోనే పుట్టాను' అని చెప్పింది. పండితుడు చిరునవ్వు నవ్వి "అమ్మా! నీవు శూద్రకులంలో పుట్టినా సత్యవాక్కు వలన బ్రాహ్మణివయ్యావు. నా కుమారుడు బ్రాహ్మణ కుటుంబంలో పుట్టినా అవృతం వలన అబ్రాహ్మణుడయ్యాడు. నీకిష్టమైతే నీవు శూద్రుడిని



పెళ్లాడి మా ఇంటి కోడలివి కావచ్చు” అన్నారు.

సత్యాన్ని సాధించడం ఎలా? అల్ప విషయాల్లో కూడా అబద్ధం చెప్పకూడదు. ఎప్పుడూ నిజాయితీతో మెలగాలి. మనకొచ్చే లాభాన్ని కూడా వదలుకొని నిజం చెప్పాలి. నష్టమొచ్చినా సరే అనృతం పలకకూడదు. సత్యం కొరకు పోరాడేవారితో చేతులు కలపాలి. ఎవరిమీదా నిష్కారణంగా అపోహలు, అనిష్టాలు పెంచుకోకూడదు. నిజం తెలుసుకోవాలి. సత్యాన్ని పాటించాలి అనే తపన ఉండాలి. మన జీవితం, మన పనులు సత్యానికి సాక్ష్యం పలికేలా ఉండాలి. ఇతరులను కూడా సత్యం చెప్పమని ప్రోత్సహించాలి.

సాధకుడయినవాడు నిందాస్తుతుల యెడల మౌనాన్ని వహిస్తాడు. దేనినయినా సంతోషంగానే స్వీకరిస్తాడు. ఇది తన ఇల్లు, ఇది కాదు అన్న భావనలకు అతీతంగా మెలుగుతాడు. స్థిరచిత్తుడై మహాభక్తుడయి వర్ధిల్లుతాడు. జీవనయాత్ర సాగుతుండగా కొందరు ఎదురై నిందలను గుప్పించవచ్చు. కొందరు కలసివచ్చి స్తుతులను గుమ్మరించవచ్చు. నిందింపబడినచోట కృంగిపోకూడదు. అభినందింపబడినచోట పొంగిపోకూడదు. నిందాస్తుతులు అన్నవి రెండూ వ్యక్తమవుతున్నది–ఒకే దైవం నుండి అని గమనించుకోవాలి. అతడు అక్కడ అలా ఎందుకు ప్రవర్తిస్తున్నాడు. ఇక్కడ ఇలా ఎందుకు చేయి కలుపుతున్నాడు అన్నది మన గ్రహింపుకు రావాలి. ఆ వెనుక ఉన్న పరమార్థమేదో మనకు బోధపడాలి. ఆ పరమార్థానికి అనుగుణంగా మన జీవనయాత్రను మలచుకోవాలి. రెండింటి యెడల మౌనాన్ని వహిస్తూ మూలకారణం వైపునకు ధ్యానాన్ని కొనసాగించాలి.

ధ్యానం అలా కొనసాగుతున్నపుడు అది ఏదైనప్పటికీ దానిని సంతోషంగా స్వీకరించడం చేతనవుతుంది. అన్నీ అతడి ప్రసాదమే. అతడి అనుగ్రహమే. అతడి సంకల్పమే అని తెలియవస్తుంది. దానితో ఆ సంతోషస్థితిలో నిలబడిన మనస్సునకు ఇక చెదిరిపోవడముండదు. బదులు చెప్పడముంటుంది. సన్నివేశాలను అవలీలగా నిర్వహించడం చేతనవుతుంది. పరిష్కారాలు అట్లే పొడగడతాయి. సన్నివేశాలనన్నింటి నుండి లోకహితమే సాధింపబడుతుంది. అది మంచిగా వచ్చినా చెడుగా వచ్చినా లోకహితంవైపుకు మళ్లించబడుతుంది. అన్యకర్మలు పునీతమవుతాయి. పరిసరాలు పరవశిస్తాయి.

ఇక అతనికి ఇది తన నివాసము, ఇది కాదు అన్న బేధభావం కరిగి పోతుంది. ఎక్కడ ఉంటే









**దైవానికి 'సహస్ర' నామాలు. సద్గురువుకు 'శతసహస్రకోటి' నామ వైభవాలు.** ఒక్కో గురుస్వరూపాన్ని దర్శించుకుంటూ పోతే మద్గురుస్వరూపంలోని ఒక పరమాణువు అవగతమవుతుంది. ఇలా ఎన్ని జన్మలు ఆ అనంతమూర్తి అయిన గురువును అంటిపెట్టుకొని, ఆంతర్యంలో నింపుకుంటే ఆ చరణకమలాలలో 'అణిగి'పోగలం? సాధ్యమయ్యేది కాదు! మా గురుదేవులు ఉటంకించే నారాయణ – నారద – నరుని కథలో లాగా మనలో 'తృప్తి–ఆనందాలు' కలగాలి. 'గురు'నారాయణుని అనుగ్రహం వర్షించాలి – 'గురుచరణ' వైకుంఠము చేరాలి. అదే మనకు రక్ష. కాలక్రమానుగతంగా పరమాచార్యుల చరిత్రను దర్శిస్తూ, వెళుతున్నాం. పరుగు పరుగున సద్గురు పదాల చెంతకు వెళుతున్న క్షణంలో విరబూసిన 'పువ్వు' కనబడి – “ఇదిగో, నన్నూ నీతో తీసుకువెళ్లవూ! – ఆ పదాల చెంత వాలిపోవాలని ఉంది” అని పిలిస్తే వదిలేస్తామా? మనకు దొరికిన 'నీడ'లోనే – ఆ పువ్వుకు 'తోడు'. అలాగే మన 'కథ' మరల 'కంచి'కి చేరేలోపు ఒక అనుభవపుష్పం – అవధరిద్దాం – ఆలోచిద్దాం.

పరమాచార్యస్వామి కార్వేటి నగరంలో మకాం చేస్తున్న రోజులు. ఊరికి కొంతదూరంలోని చిట్టడవిలో పీఠము, పీఠ పరివారముతో కలిసి పరివేష్ఠితులయ్యారు స్వామి. పరవశించే ప్రకృతి మాత ఒడిలో ఒక చక్కని పర్ణశాల. పరిపూర్ణ ఆ ప్రేమస్వరూపుని సేవించుకోవడానికి పూర్ణమైన ఒక కొలను. ఆ పర్ణశాల వెనుక శ్రీచరణుల ఏకాంత వాసము. 'భారతీనిరుక్తి' అనే గ్రంథమునకు స్వామివారి ఆశీస్సుల నిమిత్తము అక్కడకు చేరారు–ఆశ్రితులైన హరిసాంబశివశాస్త్రి. శ్రీచరణుల చెంతకు చేరే సమయంలో అక్కడకు చేరిన ఒక విదేశీయుడు భారతీయ వస్త్రధారణలో సాధారణ దుస్తులు ధరించి స్వామికి నమస్కరిస్తూ కనిపించాడు. అతడు రుమేనియా దేశస్థుడు. కళాశాల అధ్యాపకుడైన విద్యావిజ్ఞాన సంపన్నుడు. ఆర్థికంగాను, గృహస్థుగాను, వృత్తిపరంగాను స్థిరపడినవాడు. జీవితంలో ఏలోటూ లేనివాడు. కొంత సమయం గడిచాక అతనితో జరిగిన సంభాషణలోని ఆవశ్యక అంశాలు.

“మీకు ఎటువంటి లోటూ లేదు కదా! సమస్యలెరుగని మీరు, మీ దేశం విడిచి భారతదేశానికి ఎందుకు వచ్చినట్లు?” ఈ ప్రశ్నకు చిరునవ్వు నవ్వి క్షణకాలం మౌనం వహించి ఉద్విగ్నమైన కంఠంతో ఇలా చెప్పారు వారు. “సిరిసంపదలకు, భౌతిక విజ్ఞాన సంపదలకు కొరతలేదు మా జీవితాలలో. నియమబద్ధమయిన జీవితవిధానం లేని సాంఘికజీవనం మాది. నూత్న యంత్రసామగ్రిని ఎలా సృష్టించాలి? మారణాయుధాలను గొప్పగా ఎలా తయారుచేయాలి? విలాస వస్తువులు,



# గురుకృపాలహరి

**మహాత్ముల గాథలు దివ్యప్రబంధాలు. వారి చరితం చిరస్మరణీయం. దేశమాత యొక్క కీర్తి ప్రతిష్ఠలను ఖంధఖండాంతరముల యందు ఇనుమడింపచేయు అనుంగు బిడ్డలు ఆ సుచరితులు. వివిధ వ్యామోహాలకు లోనై దిక్కుగానక కింకర్తవ్యతామూఢులైన దీనులపాలిటి ఆశాజ్యోతులు. వారి సుకృతుల వలన దేశచరిత్ర సువర్ణాధ్యాయ విరాజితమై అలరారుతుంది. చరిత్రాకాశపథంలో ధృవతారలై వెలుగొందెడి ఆరనిజోతులు – ఆ మహాత్ములు – అట్టి మహాత్ముల శ్రేణిలో నిలిచిన ఆరాధ్యమూర్తి శ్రీకాంచీ పరమాచార్యులు** (మధురస్మృతి నుండి). అట్టి ఆరాధ్యమూర్తి స్మరణ కేవలం మా గురుదేవుల కృపావిశేషంవల్లనే జరుగుతోంది. మా గురుచంద్రుల కృపావిశేషమేమంటే వారు ఏదీ బోధించరు – నేర్చుకునేలా చేస్తారు. వారి మార్గం వినూత్నము, విశిష్టము. **వారిదంతా చేతల మార్గం – మాటలకు చోటులేని అనుగ్రహదుర్గం.** 'సత్' పదార్థంతో సదా సాంగత్యంలో ఉండమని – అందుకు సత్పురుషుల సన్నిధిని ఆశ్రయించమని – అట్టి సత్పురుషుల సన్నిధి లభించనపుడు వారి సచ్చరితలు ఆ సన్నిధిని ప్రసాదించగలవని తెలియచెప్పి మా వంటి ఎందరికో దారిచూపిన దయాసముద్రులు శ్రీబాబూజీ. 'నా భక్తుని ఇంట అన్నవస్త్రాలకు లోటుండదు' అన్న శ్రీసాయి అభయవాక్కు మా జీవితాలలో గురు అనుగ్రహంగా వర్షించి మమ్ము కాపాడుతోంది. కడలుడిపి నీరాడని మేమే శ్రీసాయి ఇవ్వదలచినది ఏమిటో తెలియకున్నాము. ద్వారం దగ్గర వారి ఎదురుచూపులు మమ్ము సదా అప్రమత్తం చేస్తూనే ఉన్నాయి. మా వంటి దీనులకు వారి ప్రేమానురాగాలే నిజమైన ఆశాజ్యోతులు. 'ఉన్న' స్థితి నుండి 'ఉన్నత' స్థితికి మమ్ము చేర్చడానికి అవనికి విచ్చేసిన ఉదారస్వభావులు మా గురుచంద్రులు.

గురుబంధువుల్లారా! పరమాచార్యుల జీవిత ప్రస్థానంలో ప్రతీ సంఘటన దైవం యొక్క అస్తిత్వాన్ని, ఉనికిని సంపూర్ణంగా తెలియచెప్పి సద్గురుపథంలో స్థిరంగా సాగిపోయేందుకు మనలో ఒక నూతన ఉత్తేజాన్ని, ఉత్సుకతను కలిగిస్తూ, మానసికంగా మనలను సంసిద్ధులను చేస్తుందనడంలో సందేహం లేదు. ఎందుచేతనంటే చంద్రశేఖరుల జీవిత గమనం మనకు "అయ్యో! ఇంతటి గొప్ప మహాత్ముని దర్శనం చేసుకోలేకపోయామే" అన్న ఒక లోటును కలిగించి – ఇంతలోనే "శ్రీబాబూజీ వంటి మహామహిమాన్వితమైన సద్గురుస్వరూపం చెంతకు చేరి, వారి చరణాలచెంత చేరి మనకింత చోటు లభించిందన్న" 'తృప్తి'లో తన్మయమవుతోందంటే 'గురుస్వరూపం' లోని శోభ మన మనసుకు అణువంతైనా అవగతమయ్యిందనే కదా!

**"దేవుడంటే ఒక మధురభావన, మహాశక్తి" అంటారు భగవాన్ రమణమహర్షి.**







అక్కడే తన నివాసము. ఈ సృష్టి అంతా తన నివాసమే! ఇందులో తనదికానిది ఏది? తానుకానిది ఏది? తనవారు, పరులు అన్నది కూడా కరిగిపోతుంది. ఎవరినీ పరాయిగా చూడటముండదు. కిరాయిగా భావించడముండదు. అంతటా దైవమే గోచరిస్తాడు. అతడే తన నివాసమని తెలియవస్తుంది. మనస్సు అతనియందు లగ్నమవుతుంది. దానితో మనసుకు స్థిరత్వమొస్తుంది.

దైవమందు కుదురుకొన్న మనస్సు మహిమాన్వితమవుతుంది. మహాకార్యసాధనకు వినియోగింప బడుతుంది. భూమిపైన భగవంతుని ఉనికిని అనుభవానికి తెస్తుంది. అనంతమైన శక్తియుక్తులను అనుక్షణం పొందుతూ ఉంటుంది. నిరంతరం లోకహిత కార్యాలలో నిమగ్నమవుతుంటుంది. గాలికి రెపరెపలాడుతున్నపుడు దీపం మనకు వెలుగును సరిగా అందించలేదు. పరిసరాలను చక్కగా చూపలేదు. ఆ దీపపుమొగ్గ ఎంత పెద్దదయినప్పటికీ కదలిపోతున్నవేళ అది చేయగలిగింది లేదు. అదే గాలిపెద్దగా లేనిచోట దీపం నిలబెట్టినప్పుడు దీపపుమొగ్గ నిలబడుతుంది. ఆ మొగ్గ ఎంత చిన్నగా ఉన్నా సరే చక్కగా నిలిచి వెలుగుతుంది. పరిసరాలను మనకు స్పష్టంగా చూపుతుంది. మనస్సు ఆ దీపం లాంటిది. సన్నివేశాల తాకిడికి చెదిరిపోతున్నవేళ అది చేయగలిగింది లేదు. **దైవంలో కుదురుకున్న మనస్సుకు ఇక అసాధ్యమన్నది ఉండదు.** ఈ సత్యాన్ని తెలియచెపుతూనే విభూతియోగంలో కృష్ణుడంటాడు కదా–ఇంద్రియాలలో మనస్సును నేను అని. మనస్సుకంత పెద్దపీట వేశాడు అతడు. తన స్వరూపంగా దాని వినియోగాన్ని నేర్వమన్నాడు. మనస్సు ఉన్నందుకు ఫలితమిది– అని గ్రహించమన్నాడు.

అలాంటి దివ్యస్థితిలో అనుభవానికి వచ్చేదే భక్తి – దానిని అనుభవిస్తున్న వాడు భక్తుడు. భక్తి అంటే ఏమిటి? కలయిక, వర్ణభక్తి అంటున్నాం. అంటే రెండు రంగులు కలుస్తున్నాయిక్కడ. అలాగే మనస్సు దైవాన్ని సమీపించినవేళ దైవం మనస్సును స్పృశిస్తుంది. ఆ స్పర్శలో అనుభవమయ్యేదే భక్తి. ఆ స్పర్శను నిరంతరం పొందుతున్నవాడు భక్తుడు. ఇటు మనస్సు, అటుదైవం నరనారాయణులై ఒకరినొకరు కౌగిలించుకొన్నప్పటి స్థితి అది. జీవితం అలాంటి కౌగిలింత కాగలిగినవాడు అంతకంటే కావలసిందేముంటుంది. **అలాంటి భక్తునిగా మానవుణ్ణి తీర్చిదిద్దేటందుకే ఈ సాధనంతా! అలాంటి కౌగిలింతను నిరంతరం అనుభవించడానికే ఈ వివరణ అంతా. ప్రేమతత్త్వసాధనే భక్తికి పరిపూర్ణత.**

–పార్థసారధి ప్రవచనాలు



**మనసులోని కోరిక పెదవి దాటకముందే తీర్చే వరదాత సద్గురువు.**

## పరమాచార్య ఇచ్చిన భరణం

పంచాపకేశన్ అనే ఒక పెద్దాయన 1952 దాకా శ్రీమఠంలో కైంకర్యం చేసేవారు. పరమాచార్య స్వామి వారికి కైంకర్యం చెయ్యడమే ఆయన జీవితాశయం. కొద్దిగా అనారోగ్యం చేయడం వల్ల పరమాచార్య స్వామి వద్ద నుండి సెలవు తీసుకుని తంజావూరు దగ్గరనున్న అతని స్వగ్రామానికి వెళ్ళిపోయాడు. కంచి మఠాన్ని వదిలి వెళ్ళినా అతను మాత్రం ప్రతినిత్యమూ పరమాచార్య స్వామివారిని ఆరాధించేవాడు. ఎల్లప్పుడూ స్వామి వారి స్మరణ చేసేవాడు. స్వామి వారి పూజ విషయంలో చిన్న అలసత్వం కూడా చేసేవాడు కాదు. అతనికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. అందరికి పెళ్ళిళ్ళయ్యాయి. తన తండ్రి అంత అనారోగ్యంలో కూడా ఇంకా పరమాచార్య స్వామి వారి కైంకర్యం చెయ్యడం చూసి, అతని పెద్దబ్బాయి ఇలా అన్నాడు.

"ఎందుకు నాన్నా! ఎప్పుడూ పరమాచార్య స్వామి వారి సేవలో తలమునకలై ఉంటావు? మీరు చదివిన చదువుకి ఏదైనా ప్రభుత్వ ఉద్యోగం చేసినట్లైతే, మీకు ఈ పాటికి దండిగా ఫించను (భరణం)గా వచ్చేది. ఆ డబ్బుతో మీరు హాయిగా బ్రతికేవారు కదా, ఏమంటారు?" తన కొడుకు అలా అనడంతో ఆ పెద్దాయన ఆవేదనగా ఇలా చెప్పాడు. "రేయ్! మహాస్వామి వారి కైంకర్యం చెయ్యాలంటే పెట్టిపుట్టుండాలిరా! నాకు ఆ అదృష్టం దక్కింది. ఆ సేవలో స్వామివారికి దగ్గరగా ఉన్నాను. దాని వల్ల మీకు కలిగిన ఇబ్బంది ఏముంది? మంచి చదువులు చదువుకున్నారు. పెళ్ళిళ్ళు కూడా చేసుకున్నారు. కేవలం మనుష్య రూపంలో ఉన్న ఆ భగవంతుడే మనకు ఏ లోటు రాకుండా చూసుకోగలడు".

"లేదు నాన్నా! మీరు ప్రభుత్వ ఉద్యోగంలో ఉండి ఉంటే ఈపాటికి మీకు పింఛను వస్తుండేది కదా అనే ఉద్దేశ్యంతో నేను అలా అన్నాను" అని ఈ విషయం అంతటితో ముగించాడు. ఈ సంఘటన జరిగిన కొన్ని రోజుల తరువాత చెన్నైలో ఒక వివాహం జరిగింది. అత్యంత వైభవంగా జరిగిన ఆ వివాహానికి అతని పెద్దబ్బాయి కూడా వెళ్ళాడు. పెళ్ళిక్రతువు ముగిసిన తరువాత వధూవరులిద్దరిని కంచికి తీసుకుని వెళ్లారు, స్వామి వారి ఆశీస్సులకోసం. పంచాపకేశన్ పెద్ద కుమారుడు కూడా వారితో పాటు కంచి వెళ్ళాడు. ఒకరి తరువాత ఒకరు స్వామి వారి ఆశీస్సులు అందుకుంటూ ముందుకు సాగిపోతున్నారు. ఇతని వంతురాగానే స్వామి వారి ముందు



తొలగించాలని చూసేది కూడా ఆ వ్యవస్థలో భాగమే కాబట్టి దానిని అదే తొలగించుకోలేదు. (గురువుగారు నవ్వుతూ...)

**భక్తుడు :** కాబట్టి ఇష్టాయిష్టాలు తలెత్తినప్పుడు మనం బాబాను గుర్తుచేసుకోవాలా గురువుగారూ? మీరు చెబుతున్నది ఇదే కదా?

**గురువుగారు :** నా ఉద్దేశ్యం కేవలం బాబాను గుర్తుచేసుకోమని మాత్రమే కాదు. బాబాకు ఏమి ఇష్టమో, ఏది మిమ్మల్ని బాబాకు దగ్గర చేస్తుందో ఆలోచించడానికి ప్రయత్నించండి. అది మీ కిష్టమైనా కాకపోయినా, అది బాబాకు సంబంధించినది కాబట్టి, మీరు దానిని ఇష్టపడటం మొదలుపెడతారు. దానిని ఇష్టపడటానికి ప్రయత్నించండి. ఆ ప్రయత్నం అది బాబాకు సంబంధించినది అనే విషయాన్ని గుర్తు చేస్తుంది. బాబాతో దానికి గల సంబంధాన్ని గుర్తుపెట్టుకోవడం వల్ల మీరు దానిని ఇష్టపడతారు.

**భక్తుడు :** గురువుగారూ! ఏదైనా పనిలో నిమగ్నమయితే ఎప్పుడూ మన గురించి మనం ఆలోచించుకోవడం తగ్గుతుందని, మనల్ని మనం మరచిపోగలమని అదే ఆ పని యొక్క ప్రయోజనమని మీరు చెప్పారు. ఇది కేవలం ఆ పని చేస్తున్నంతవరకే ఉంటుందా లేక ఈ ప్రభావం తరువాత కూడా ఉంటుందా?

**గురువుగారు :** ఖచ్చితంగా తర్వాత కూడా ఉంటుంది. మీరు ఆ పనిచేస్తున్నంతవరకు మీ వాసనలు (Patterns) విచ్ఛిన్నమవుతూ ఉంటాయి. అది కేవలం ఆ పని చేస్తున్నంతవరకే కాదు, ఆ తరువాత కూడా కొనసాగుతుంది. ఎప్పుడూ మన గురించే ఆలోచిస్తూ ఉండటం, మనమే అన్నింటికీ కేంద్రంగా ఉండాలనుకోవడం, ఎప్పుడూ మన స్వంత కథల గురించే మాట్లాడుతూ, ఆలోచిస్తూ ఉండటం – ఇలాంటి అలవాట్లు బలహీనపడతాయి. మనం చేసే పని అనే కథ మన ఇతర కథలను ముక్కలు చేస్తుంది.

***–శరశ్చంద్రికలు, మే 2015 నుండి***

*సద్గురువు తనకై తాను శిష్యునివద్దకు వచ్చును. ఇది సాంప్రదాయము, ఆచారము. సద్గురువును అనుసరించు శిష్యునకు జన్మసాఫల్యము తథ్యము. జన్మసాఫల్యతకు అర్హత గల జీవునకు సద్గురువు సాన్నిధ్యమిచ్చి, అతని ప్రజ్ఞకు విశేషమైన శక్తిని లభింపచేస్తాడు. జీవుని పవిత్రత, సంసిద్ధతలే సద్గురువు చూచు రెండు ముఖ్య లక్షణములు. 'సమర్థత' గురువేర్పరచగలడు. దేహధారులయందు వసించు జీవప్రజ్ఞను, దానిననుసరించి యుండు దైవప్రజ్ఞను చూడగలిగినవారే మహాత్ములు. – గురుకృప*

ఒకవేళ మనం జాగ్రత్త వహించవలసి వస్తే మనం ఒక పనికి (వ్యక్తీకరణకు) బదులు మరొక పనిని (వ్యక్తీకరణను) ఎందుకు ఎంచుకున్నాం అనే విషయంలో జాగ్రత్త వహించాలి. అక్కడ మనం జాగరూకతతో ఉండాలి. ఉదాహరణకు, అక్కడ చాలా అధికార దర్పంతో ప్రవర్తించే వ్యక్తి ఉన్నాడు, ఆయనతో పని చేయాల్సి వస్తుందని మీరు కొన్ని పనులను ఎంచుకోకపోవచ్చు. లేదూ, నేను చాలా మేధావిని కాబట్టి వంటపని చెయ్యను అని మీరు అనుకోవచ్చు (గురువుగారు నవ్వుతూ...) పనిని ఎంచుకోవలసి వచ్చినప్పుడు మీరు ఇలాంటి విషయాలలో చాలా జాగ్రత్తగా ఉండాలి.

ఇటువంటి వ్యక్తీకరణల వెనుకగల ప్రాథమికమైన సూత్రాన్ని మాత్రం ఎవ్వరూ మర్చిపోకూడదు, లేకపోతే వాటి వలన ప్రయోజనం ఉండదు. ఒక పని (వ్యక్తీకరణ) మన అహంకారాన్ని పెంచుతుందా, పోగొడుతుందా అనే విషయంలో మనం జాగ్రత్తగా ఉండాలి. ఇది చాలా సూక్ష్మంగా, తికమకపెట్టేలా ఉంటుంది. అది ఎటువంటి వ్యక్తీకరణ అయినా అది మిమ్మల్ని మృదువుగా చేసేలా ఉండాలి. ప్రేమ యొక్క ప్రధానమైన ఉద్ధేశ్యం అహంకారం లేకుండా చెయ్యడమే – అక్కడ మిమ్మల్ని మీరు కోల్పోవాలి. కాబట్టి మీరు ఒక్క విషయం గుర్తుపెట్టుకుంటే చాలు. మనం చేసే ఏ పనిలోనైనా – అది శారీరకమైనది కావచ్చు, మేధస్సుకు సంబంధించినది కావచ్చు – మనం మన అహంకారాన్ని కొంత కోల్పోవాలి. మీరు ఆ పని పూర్తి చేసిన తరువాత మీకు మీరు తేలికగా అనిపించాలి. మళ్ళీ ఆ పని చేస్తే ఇంకొన్ని గ్రాములు (అహంకారం) పోగొట్టుకోవాలి, మీరు మళ్ళీ చేస్తారు మళ్ళీ ఇంకొన్ని గ్రాములు (అహం) పోగొట్టుకుంటారు. మీరు ఎంతగా అహంకారాన్ని కోల్పోతారో అంతగా ప్రయోజనం పొందుతారు.

**భక్తుడు :** గురువుగారూ! మా ఇష్టాయిష్టాలను అధిగమించడం ఎలా?

**గురువుగారు : మీరు ఇష్టపడే విషయాలన్నింటికన్నా బాబాను ఎక్కువగా ఇష్టపడితే ఆ ఇష్టంలో మిగతా ఇష్టాలన్నీ లేకుండాపోతాయి.** అలాగని మీకు ఇష్టాయిష్టాలే ఉండవని కాదు. అవి ఉంటాయి. మీరు వాటిని లేకుండా చేసుకోవాలనుకుంటే అది మిమ్మల్ని మీరు లేకుండా చేసుకోవడానికి చేసే ప్రయత్నంలా ఉంటుంది. మీరంటూ లేకుండా పోవడం మీకు ఎలాగూ ఇష్టం ఉండదు. కాబట్టి మీరు ఆ ప్రయత్నాన్ని ప్రతిఘటిస్తారు. నిజానికి మీరు మీ ఇష్టాయిష్టాలను తుడిచివేయలేరు. ఎందుకంటే అది మీరు కూర్చొని ఉన్న కొమ్మను మీరే నరుక్కోవడం లాంటిది. లేదా కంప్యూటర్ పరిభాషలో చెప్పాలంటే ఆపరేటింగ్ సిస్టమ్ ఉన్న భాగం (Partition)లోనే ఉండి ఆపరేటింగ్ సిస్టమ్‌నే తొలగించడానికి ప్రయత్నం చేయడంలా ఉంటుంది. అది మీ వల్ల కాదు. ఎందుకంటే ఆ వ్యవస్థని









నిలబడ్డాడు. స్వామి వారు తలెత్తి అతడిని చూసి, "నువ్వు పంచాపకేశన్ కుమారుడివి కదూ?" అని అడిగారు. ఆశ్చర్యపడుతూ అవునని సమాధానమిచ్చాడు. "మీ తండ్రిగారు ఎలా ఉన్నారు? నాపై ఎంతటి భక్తో తెలుసా మీ నాన్నకి? వారిని బాగా చూసుకోండి. ఎంతమంది పిల్లలు మీరు?" మొదలైన విషయాలు అడిగారు.

"ఈ మఠంలో సేవచేసేవారికి చాలా చెయ్యాలని నాకూ ఆశ. కానీ, నేను ఇక్కడ మఠం పరిపాలకుణ్ణి మాత్రమే. కనుక పెద్దగా ఏమీ చెయ్యలేను. ప్రజలు ఇచ్చిన దానితో మఠాన్ని పరిపాలిస్తున్నాను. ఇది ప్రభుత్వ కార్యాలయం కాదుగా! అందరూ బావుండాలని ఆ పరదేవత కామాక్షిని ప్రార్థించడం తప్ప ఏం చెయ్యగలను? కానీ, మీ తండ్రి భక్తికి, అతడు ఈ మఠానికి చేసిన సేవకి తనకి ఏమైనా చెయ్యాలని నా ఆశ. కనుక ప్రతి నెలా 25 కల్లాల ధాన్యం అందుతుంది 'భరణం'గా!" అని అన్నారు.

ఇది వినగానే అతడు స్వామివారికి సాష్టాంగపడి, ఏడ్చాడు. "సర్వేశ్వరా! కేవలం వారి గురించి ఆలోచించి అలా అన్నాను. కాని మీకు చేసిన సేవని నేను నిందించలేదు. నన్ను క్షమించండి" అని వేడుకున్నాడు. "నేను నిన్ను నిందించడం లేదు. పెద్ద సహాయం చెయ్యలేను. కాబట్టి మీ నాన్నకి ఈ చిన్న ఏర్పాటు చేశాను" అని ఆ త్రికాలజ్ఞాని అతణ్ణి ఓదార్చాడు. తన తండ్రి సేవకి ఈ ఫలితం చాలు అనుకున్న ఆ కుమారుడు కూడా తన తండ్రి దారిలోనే నడిచి పరమాచార్య స్వామి వారికి సేవకుడయ్యాడు. ఈ నాటికి నీడమంగళంలోని అతని ఇంటికి అతని భరణం (ధాన్యం) రూపంలో అందుతోంది.

**– *"కంచి మహనిన్ కరునై ఉళ్ళమ్" నుండి...***

## విశ్వసించిన వారికి విశ్వమంత

బాబా, గురుదేవులకు అనేకానేక సాష్టాంగ నమస్కారములు చేసుకుంటూ, వారు నాకు బ్రతుకు భిక్ష పెట్టిన తీరును మీతో పంచుకోవడానికి ప్రయత్నిస్తాను. 2004వ సం॥ ఫిబ్రవరి 14న ఒక గురుబంధువు ఇంట్లో సత్సంగం జరిగిన రోజున సత్సంగం పూర్తయ్యి, ఇంటికి బయలుదేరగా, మార్గమధ్యంలో నేను నడవడం కష్టంగా ఉండటం వలన నా భార్య అడిగింది 'ఏమైందని'?. "ఏంటో నాకు ఎడమచేయి అరచేతి నుండి నొప్పి ప్రారంభమయింది. చాలా నొప్పిగా ఉందని" చెప్పాను. వెంటనున్న ఒక గురుబంధువు నన్ను ఇంటి దగ్గర వదిలిపెట్టారు. నేను బాబాకు, గురువుగారికి నమస్కారం చేసుకొని, ఊదీ పెట్టుకొని పడుకున్నాను. కానీ నాకు వెంటనే హాస్పటల్‌కి



వెళ్లాలని అనిపించింది. మాకు దగ్గరగా ఉన్న హాస్పటల్‌కి వెళ్ళగా డాక్టర్‌గారు, “ఇది హార్టు ప్రాబ్లెమ్. మీరు లేట్ చేయకుండా వెంటనే ఒంగోలు తీసుకువెళ్ళండి” అని ఒక టాబ్లెట్ ఇచ్చి, నాలుక క్రింద పెట్టుకోమన్నారు. నేను వెంటనే సెల్‌ఫోన్ తీసి గురుబంధువులకు నా ప్రాబ్లెమ్ గురించి గురుదేవులకు చెప్పమంటున్నాను. డాక్టర్‌గారు చూసి, మీరు సెల్‌ఫోన్ వాడకూడదని చెప్పారు. నేను తెలిసిన వాళ్ళకు ఫోన్ చేసి చెప్తున్నాను–గురువుగారికి చెప్పమని. ఈలోగా మావాళ్ళు కారు పిలిపించి కారు ఎక్కించారు. కారులో బాబా గురుదేవుల ఫొటోలతో ఒంగోలు బయలుదేరాము.

నాకు అరచేయి నొప్పి భరించరానిదిగా ఉంది. నా భార్యను అడుగుతున్నాను–ఒంగోలు ఇంకా ఎంత దూరం ఉందని. హాస్పటల్‌కి ఒక గంట 15 ని॥లలో చేరుకున్నాము. హాస్పటల్‌వాళ్ళు మీరు నడవకూడదు అని స్ట్రెచర్ తెచ్చారు. నేను మాత్రం మొండిగా నేను నడిచే వస్తానని లోపలకు నడిచి వెళ్లాను. వెంటనే డాక్టరుగారు వచ్చి వాళ్ళ సిస్టమ్ ప్రకారం వాళ్ళ పరీక్షలు చేస్తున్నారు. మధ్యలో డాక్టరుగారు నాకు వెంటనే ఏమీ కాకుండా ఉండటానికి ఒక ఇంజక్షన్ చేయాలని తెచ్చారు. నేను ఇంజక్షన్ చేయవద్దన్నాను. మొదట మా గురువుగారికి చెప్పాలి. ఆ తరువాతే ట్రీట్‌మెంట్ అని చెప్పాను. డాక్టర్‌గారు అనునయించి చెప్పారు. కానీ నేను వినలేదు. ఇక ఆయన విసిగి ఇంజక్షన్ బెడ్‌మీద పడేసి వెళ్లిపోయారు. ఈలోగా వాళ్ళు నా భార్యకు చెప్పారట. మీరు ఈ కాగితాలమీద సంతకం చేయండి అని. వాళ్ళు ఒత్తిడి చేస్తున్నారట. వాళ్ళు ఏడుపులు. డాక్టరు గారికి మాకు మధ్య 2 గంటల సమయం గడిచింది మాట లేకుండా. మీరు ఇంజక్షన్ చేయించుకోలేదు. ఇంత సమయం గడిచింది కాబట్టి గ్యారంటీ లేదని చెప్పారు. ఇదంతా చూస్తూ ఉన్నాను. ఈలోగా గురుబంధువులు సుధాకర్‌గారు, బివిఎన్ ప్రసాద్, డా॥బి.ఎస్.రెడ్డిగారు అన్నారు– “అమ్మగారికి చెప్పాం, గురువుగారికి చెప్పమని. గురువుగారికి మెసేజ్ వెళ్ళిపోయింది. నీవు భయపడవద్ద”న్నారు. డా॥బి.ఎస్.రెడ్డిగారు డాక్టరుగారితో మాట్లాడి ఇంజక్షన్ చేయించారు. ఇంజక్షన్ చేయించినా, 24 గంటలు గడిస్తేగాని మేము ఏమీ చెప్పలేమన్నారు డాక్టర్లు.

డా॥బి.ఎస్.రెడ్డిగారు తెల్లవారుఝాము వరకు ఉండి, నా దగ్గరకు వచ్చి, మనసులో ‘సాయిబాబా’ చెప్పుకో అని వెళ్ళిపోయారు. డాక్టరుగారు 4 రోజులు గడిచాక మధ్యాహ్నం రౌండ్స్‌కి వచ్చి, “ఇది బాబా ఫొటో అని తెలుస్తోంది, ఆ ప్రక్కన ఉన్నది ఎవరు” అని అడిగారు నన్ను. ఆయనేనండి మా గురువుగారు అని చెప్పాను. డాక్టరుగారు వెంటనే **“ఈ ఫొటోలో ఉన్న ఆయన ఇక్కడ**





ఎటువంటి మనశ్శాంతి ఉండదు.

**మన జీవితమంతా (సద్గురువు పట్ల గల) ప్రేమను వ్యక్తీకరించడంలో భాగం అయినపుడు ఇక ప్రతిదీ నిష్కామమే అవుతుంది.** సాధారణంగా అందరూ భగవద్గీతలో చెప్పిన నిష్కామకర్మంటే ఏ కోరికా లేకుండా చేసే పని అని అనుకుంటూ ఉంటారు. నిజానికి నిష్కామకర్మంటే ఎటువంటి ఫలాపేక్ష లేకుండా చేసే పని. ఫలితం గురించి ఆలోచించకుండా, ఆందోళనపడకుండా చేసే పని. ఒక పనిని ఆ పనిపట్లగానీ లేదా ఫలితంపట్లగానీ ఏ కోరికా లేకుండా చేయడం ఎలా సాధ్యమవుతుంది? సాధారణంగా అది సాధ్యంకాదు, దాని గురించి వేరే ఆలోచనే అక్కరలేదు. ఎప్పుడైతే మనం చేసే పని మన ప్రేమకు వ్యక్తీకరణ అవుతుందో అప్పుడు మాత్రమే అది సాధ్యమవుతుంది. అదీ నిష్కామకర్మ అంటే.

ఇక్కడ మనం చేసేది ఏదైనా సరే, అది బాబాతో మనల్ని మనం అనుసంధానం చేసుకోవడానికి ఒక మార్గం. కాబట్టే మనం ఆ పని చేస్తాం. మనం అలా చెయ్యడాన్ని ఇష్టపడతాం. మార్గమూ అదే, గమ్యమూ అదే. అది ఏదో ఫలితాన్ని పొందడానికి ఒక సాధన కాదు. మీరు ఎంచుకున్న మార్గమే మీకు ఫలితాన్నిస్తుంది. అదే నిష్కామకర్మయోగమంటే. అప్పుడు మీరు చేసే ఏ పనైనా కర్మయోగమే అవుతుంది. వ్రాస్తున్నా, పాత్రలు శుభ్రం చేస్తున్నా, నేలను ఊడుస్తున్నా – అది యోగమే అవుతుంది. నేను నాకున్న పరిమితులలో మీరందరూ అటువంటి నిష్కామకర్మ చేసేలా చేస్తున్నాను. దానిని కర్మయోగం అంటారని నేను మీకు చెప్పలేదు. ఎందుకంటే నేను ఆ విషయం చెబితే మీరు ఆ ఉత్సుకతను కోల్పోతారు. పనిచేస్తున్నవారికి ఈ విషయాలన్నీ తెలియకుండానే వారు ఆ పని చెయ్యాలని నేను కోరుకుంటాను, వారికి తెలియకుండా దెబ్బతీయాలనే నా ప్రయత్నం. (గురువుగారు నవ్వుతూ...)

**భక్తుడు :** గురువుగారూ! నేను సేవ చేయాలనుకున్నప్పుడు ఎలాంటి పనిని ఎంచుకోవాలో తెలుసుకోవడం ఎలా?

**గురువుగారు :** నేను ముందు చెప్పినట్లు, మీరు చేసే పని మీ ప్రేమకు వ్యక్తీకరణ కావాలి. మనం ప్రేమను వ్యక్తపరిచేందుకు ఒక పనిని ఎంచుకునేటప్పుడు అవి మన శక్తిసామర్థ్యాలకు అనుగుణంగా ఉండాలి, అంతేగానీ మన ఇష్టాయిష్టాలను అనుసరించి ఉండకూడదు. మన అహంకారానికి దెబ్బతగిలే అవకాశం ఉన్న పనుల నుండి మనం తప్పించుకోకూడదు. అలా తప్పించుకుని అది కూడా ప్రేమకు వ్యక్తీకరణే అని సమర్థించుకోకూడదు. కాబట్టి ఈ వ్యక్తీకరణల మధ్య తేడాలుంటాయి.



**గురువుగారు :** నేను నా చుట్టూ ఉండే వాళ్ళకు దేనినైతే అనుభవంలోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నానో అదే కర్మయోగం. ఉదాహరణకు కొందరు వ్రాయాలనుకొంటారు. అది ప్రచురిస్తామని నేను ఎప్పుడూ వారికి హామీ ఇవ్వను. (గురువుగారు నవ్వుతూ...) కేవలం వాళ్ళు వారి ప్రేమకు వ్యక్తీకరణగానే వ్రాస్తారు. మీకు నచ్చింది చెయ్యండి, కానీ అది ప్రేమకు వ్యక్తీకరణగానే చెయ్యండి అంటాను నేను. చాలామంది ఇక్కడకు వచ్చి ఎన్నో పనులు చేస్తారు – పాలు పంచుకోవడం అంటారు కదా అలా. కానీ వాళ్ళను ప్రత్యేకంగా గుర్తించడం జరగదు. వాళ్ళు సహజంగానే ఏ కోరికా లేకుండా పనిచెయ్యడం అనే పద్ధతికి అలవాటుపడతారు. కనీసం ఎవ్వరైనా తమను గుర్తించాలన్న కోరిక కూడా ఉండదు. వాళ్ళు చేసే పని కేవలం వారి ప్రేమకు వ్యక్తీకరణ మాత్రమే. అంతే! కనీసం నాతో అయినా మంచిగా ఒక మాట అనిపించుకోవాలన్న కోరిక కూడా ఉండదు. ఒకవేళ వారికి అటువంటి కోరిక ఉంటే అది సకామకర్మ అవుతుంది. అందుకనే ఎవరన్నా తాము చేసిన పనిని గురించి ప్రత్యేకంగా చెప్పాలని చూస్తున్నప్పుడు నేను వారిని తక్షణం వారిస్తాను. నేను ఇలా చేయడానికి కారణం వారిని తక్కువ చెయ్యడానికి కాదు. తమను 'గుర్తించాలి' అన్న కోరికే అహంకారానికి బీజం. **నా దగ్గరున్న వారు ఏమి చేసినా అది వారి ప్రేమకు వ్యక్తీకరణ కావాలి.** అంతకుమించి వేరే ఏ కారణంగానూ ఉండకూడదు. అప్పుడు ఆ ప్రేమ స్వచ్ఛంగా వ్యక్తమవుతుంది.

ఒకవేళ మీరు నిజంగా ఏమన్నా చెయ్యాలనుకుంటే మీ ప్రతిభాపాటవాలను బాబాకు అర్పించండి. అది మీ మనస్సుకు ఎంతో తృప్తినిస్తుంది. ఇలా నివేదన చేస్తున్నంతవరకు మీరు ప్రేమతో బాబాను గుర్తుపెట్టుకుంటారు. అందులో కొంచెం కూడా వాణిజ్యధోరణిగాని, వ్యాపారదృక్పథంగానీ, స్వార్థపరత్వంగానీ ఉండవు. ఇంతకు మించిన నిష్కామకర్మయోగం ఏముంటుంది? కొందరు చక్కగా వ్రాస్తారు, అది వారి ప్రతిభ. కొంతమంది చక్కగా వండుతారు, అది వారి ప్రతిభ. కొంతమంది బాగా శుభ్రం చేస్తారు, అది వారి ప్రతిభ. మీ ప్రతిభాపాటవాలు బాబా మీకు ఇచ్చిన బహుమానం. మీరు దానిని బాబాకు సమర్పించడం ద్వారా అది ఆయనను గుర్తుపెట్టుకోవడానికి ఒక మార్గమవుతుంది. అందులో బాబాను అనుభవంలోనికి తెచ్చుకోవడం, అదే సమయంలో దానిని వ్యక్తం చేయడం కూడా ఉంటుంది. ఇటువంటి పని అణుమాత్రం చేసినా సరే అది మీకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. ఆధ్యాత్మికత పేరుతో దానినేదో వ్యాపారంగానో, ఒక వృత్తిగానో చేసి నేను దానిని చెడగొట్టి పనికి రాకుండా చేయాలనుకోవడంలేదు. దానివల్ల మీకు





**కుర్చీమీద కూర్చొని వీడియో చూస్తున్నట్లు చూస్తున్నారు"** అని అన్నారు. నా మట్టిబుర్రకు మీరు ఏ అనుభవంతో చెప్తున్నారని అడగలేకపోయాను. నాకు మహా సంతోషం వేసింది, నా దగ్గర గురువుగారు ఉన్నారని. నేను మహదానంద పడ్డాను. డాక్టరుగారు ఇక నన్ను డిశ్చార్జ్ చేస్తానన్నారు. బయట ఏ అపోలో హాస్పటల్‌లోనో, ఎక్కడైనా ఆపరేషన్ చేయించుకో అన్నారు. అలా హాస్పటల్ నుండి బయటకు వచ్చాక తెలిసింది, ఒంగోలులో సాయిబాబా సెంట్రల్ స్కూల్ వార్షికోత్సవం జరుగుతోందని. అక్కడ అమ్మగారు చాలా బిజీగా ఉన్నారు. దూరం నుండి నమస్కరించుకున్నాను. గురువుగారి దయవలన నాకు గుర్తు వచ్చింది–గడిచిన 7 సం॥ల క్రితం రౌండ్‌హట్‌లో గురూజీని దర్శించుకొని సత్సంగ మందిరంలో బాబా ఫోటోకు సాష్టాంగ నమస్కారము చేసుకుంటుండగా, గురువుగారి దగ్గర ఉన్న గురుబంధువు కంగారు కంగారుగా వెతుకుతున్నాడు ఎవరి గురించా అని– నేను తలపైకెత్తి చూడగా ఆయన నన్ను చూసి రావయ్యా, నీ గురించే అని, గురువుగారు నిన్ను మెడికల్ టెస్ట్‌లు చేయించు కోమన్నారు అని చెప్పారు. ఆశ్రమంలో వారంతా నాకు ఏమైందని అడగగా నాకేమి కాలేదు, నాకు గురువుగారు ఉండగా నాకేంటని అందరితో అన్నాను.

ఇక నేను కందుకూరు చేరి మెడికల్ టెస్ట్‌లు చేయించగా, యూరిన్‌లో షుగరు, బ్లడ్‌లో షుగరు అని రిపోర్టులు రాగా, అందరం ఆశ్చర్యపోయాం. నాది ఎంతో గొప్ప ఆరోగ్యం అని అనుకునేవాడిని. భయపడలేదు, ఎందుకంటే గురువుగారు నాకు భయపడకుండా ఉండేటట్లు ఆశీర్వదిస్తారని నాకు అర్థం అయింది. వెంటనే గురూజీకి మెసేజ్ పంపగా, మరలా ప్రక్కరోజు ఫాస్టింగ్‌లో పరీక్ష చేయించమన్నారు. అలా చేయించగా, అన్ని రిపోర్టులు నిల్‌గా వచ్చాయి. ఇక నా ఆనందానికి అవధులు లేవు. మరలా గురూజీకి మెసేజ్ పంపగా అధునాతన పరికరాలు ఉన్నచోట పరీక్షలు చేయించుకోమని చెప్పారట. ఇక్కడనే నేను గ్రహించుకోలేకపోయాను. ఎప్పుడైతే షుగర్ జబ్బులేదని తెలిసిందో, ఆ ఆనందంలో పెద్దగా పట్టించుకోక మామూలుగా ఉన్నచోట పరీక్ష చేయించి, మెసేజ్ పంపగా గురూజీ ఇక ఇవేవీ ఆలోచించకుండా అతని పనులు అతనిని చూసుకోమన్నారట.

ఇక నేను నా పనులలో పడిపోయాను. షుగర్ జబ్బునే సమూలంగా లేకుండా చేయడంలో గురువుగారు ఏమై ఉంటారో మీరే గ్రహించండి. ఇది నిజంగా నా జీవితంలో ఒక బంగారు పేజీ. నేను తినే తిండి, కట్టుకున్న గుడ్డ, పీల్చే ఊపిరి గురుదేవుల దయతో జరగాలని ప్రార్థించుకుంటున్నాను.

విశ్వపాలకుడైన గురుదేవులు నాకు గుండెజబ్బు వచ్చినా, ఆ జబ్బు నుండి రక్షించి,



కాపాడబడుతున్న వ్యక్తిని. ఆయన చేసిన మేలుకు సాక్షిని. ఇంతలా గురువుగారు నన్ను కాపాడుతున్నా, వచ్చే పోయే వాళ్ళు గుండెకు కదయ్యా ప్రాబ్లెమ్ ఏదైనా అయితే ఏంటి అనేసరికి ఈ నమ్మకం మొత్తం పోయేది. నేను చచ్చిపోతానా అని ప్రాణభయంతో కొట్టుకొనేవాడిని. ఇలా ఎన్నోసార్లు ఒక సంవత్సరం పైనే బాధపడుతూనే ఉన్నాను. కాని గురువుగారు నన్ను కాపాడుతున్నారనేది మరిచేవాడిని. బెంగుళూరు నుండి మా బావగారు వచ్చి, "బావగారూ! బెంగుళూరు రండి. అక్కడ వైట్‌ఫీల్డ్‌లో అన్నీ ఫ్రీగా చేస్తారు" అని చెప్పి, తీసుకువెళ్ళాడు. వాళ్ళు అన్ని టెస్టులు చేసి, యాంజియోప్లాస్టీ చేస్తే సరిపోతుంది అని చెప్పారు. గదులు ఖాళీగా లేవు, కొంతసేపు వేచి ఉండండి అని అన్నారు.

ఈలోగా నేను మా బావగారిని ఇక్కడ దగ్గరలో బాబా మందిరం లేదా అని, అడుగగా, ఇక్కడకు దగ్గరలోనే ఉన్నది అని గుడికి తీసుకొని వెళ్ళాడు. బాబా దగ్గర కూర్చొని, ఎందుకు భయపడుతున్నాను? నాకు బాబా, గురువుగారు ఉన్నారు కదా! అని మరలా ధైర్యం తెచ్చుకున్నాను. బయటకు వచ్చి విశాఖపట్నంలో ఉన్న గురుబంధువు శ్రీనివాసరావుగారికి ఫోన్ చేసాను. వాళ్ళు టెస్ట్‌లు చేసారని, (వాళ్ళు) చెప్పిందంతా చెప్పాను సార్‌కి. ఆయన రెండు మాటలు చెప్పారు. రాజుగారూ, నేను చచ్చిపోతాను, ఏదో అయిపోతుంది అనుకుంటే మీరు వెంటనే బయలుదేరి రండి, కేర్ హాస్పటల్‌లో నేను ఆపరేషన్ చేయిస్తాను, ఎంత ఖర్చు అయినా పరవాలేదు, బాబా ఉన్నారు, గురువుగారు ఉన్నారు, నాకేం కాదనుకుంటే ఒక పద్ధతి, ఇక మీ ఇష్టం. మీరే తేల్చుకోండి. మీకు ఉన్న అనారోగ్యం గురించి మీరు చెప్పలేదు గురువుగారికి. గురువుగారే కాపాడుతున్నారు. ఇక మీ ఇష్టం. అని ఆయన చెప్పారు.

వెంటనే గుడిలోకి వెళ్ళి, బాబాకు, గురువుగారికి, నమస్కారం చేసుకొని, గురువుగారండి, నేను ఆసుపత్రిలో చేరను, కందుకూరు వెళ్ళిపోతానని చెప్పి బయటకు వచ్చేసాను. మా బావగారు వద్దన్నా వినకుండా కందుకూరు వచ్చేసాము. ఇంటికి చేరుకున్నాక, మరల మొదలైంది మరణభయం. ఆరోజు శుక్రవారం గురుదేవులకు చెప్పుకొని, ప్రతి శుక్రవారం ఇంట్లో సత్సంగం ప్రారంభించుకున్నాం. గురువుగారి చేతితో ఇచ్చిన ప్రసాదంతో ప్రారంభించిన సత్సంగం ఇది. ఇక సత్సంగంలో కూర్చుని ఏడుస్తూ గురువుగారికి ఉత్తరం వ్రాసాను. పూర్తి చేసి ఆ ఉత్తరం సత్సంగంలో పెట్టేసాను. తెల్లవారుతుండగా శ్రీగురుదేవులు ఇంట్లోకి వచ్చేసారు. ఎక్కడైతే గురువుగారికి సెపరేట్‌గా ఆసనం వేస్తామో, అక్కడకు వచ్చి నిలబడ్డారు. వెంటనే చేతులు జోడించి, నమస్కారం చేసి, "గురూజీ!



## పని - ప్రేమకు ఓ చక్కని వ్యక్తీకరణ

**పనిచెయ్యి, సద్గ్రంథాలు చదువు, దేవుని నామం ఉచ్ఛరించు - శ్రీసాయిబాబా**

**భక్తుడు :** గురువుగారూ! బాబా చరిత్రలో బాబా ఎప్పుడైనా ఎవ్వరికైనా ధ్యానం చేసుకోమని సూచించారా?

**గురువుగారు :** "ధ్యానం చేయి, సద్గ్రంథాలు చదువు, పని చెయ్యి" అని మాత్రమే బాబా చెప్పారు. పనిచెయ్యి, భగవంతుని స్మరించు, మంచి గ్రంథాలు చదువు – ఇదీ బాబా చెప్పిన అసలు క్రమం. ఆయన ఈ మూడింటిని చెప్పారు.

**భక్తుడు :** బాబా ఈ మూడింటినీ ఒక ఖచ్చితమైన క్రమంలో చెప్పారంటున్నారా, గురువుగారూ?

**గురువుగారు :** అవును, పనిచెయ్యడం మొదటిది. అందుకనే నేను ఈ క్రమాన్ని గురించి ప్రత్యేకంగా చెప్పాను.

**భక్తుడు :** బాబా పనిచెయ్యడాన్ని మొదటగా ఎందుకు చెప్పారు?

**గురువుగారు :** ఎందుకంటే నిరంతరం బాబాను స్మరించడం, ఆయనను ధ్యానించడం సామాన్య జనానికి సాధ్యం కాదు. ఆ మాటకొస్తే మంచి పుస్తకాలు చదవడం కూడా అంతే. (గురువుగారు నవ్వుతూ...) ఎందుకనో చాలామంది పనిచెయ్యడాన్ని ఒక శాపంగా భావిస్తారు. దేవుడు (తాము సృష్టించిన తొలి మానవులైన) ఆడమ్ మరియు ఈవ్‌కు పనిని ఒక దండనగా విధించినట్లు, అందువలన వాళ్ళు చెమటోడ్చి తమ ఆహారాన్ని సంపాదించుకోవలసి వచ్చిందని బైబిల్‌లో ఉంది. కానీ నేను మాత్రం పనిని ఒకవరంగా భావిస్తాను. మనం కష్టపడి సంపాదించుకున్నది–అది ఎండిపోయిన రొట్టె అయినా సరే దాని మాధుర్యం దానికుంటుంది, దానిని తినడంలో ఒక సంతృప్తి ఉంటుంది. అందుకనే పని చెయ్యడానికి నేను తొలి ప్రాధాన్యతనిస్తాను. మనం పనిచేసి సంపాదించుకోవాలి. అలా కాకపోతే, మీరు భవిష్యత్తు కోసం అట్టిపెట్టుకున్న ధనమో లేక పెన్షనో ఉంటే మీరు దానితో జీవించవచ్చు. అలా అయితే సమస్య లేదు. నేను నా పెన్షన్‌తో, నా స్వంత సంపాదనతో జీవిస్తున్నాను. కానీ మొదటగా పనిచెయ్యడానికే నేను ప్రాముఖ్యతనిస్తాను. బద్ధకంగా ఉంటూ మీ కాలాన్ని వ్యర్థంగా గడిపేయవద్దు.

**భక్తుడు :** భగవద్గీత అందించిన గొప్ప సిద్ధాంతాలలో నిష్కామకర్మ ఒకటని చెప్తారు. నిష్కామకర్మ అంటే ఏమిటి? కర్మయోగం అంటే అదేనా గురువుగారూ?

## ఆ రూపం...

**అవని.. ఆకాశం...**



పరిమళమైన నీ శ్వాస
స్తబ్ధుగా ఉన్న ఉద్యానవనానికి
ఉదయసమీరంలా వచ్చింది...

నీవు క్రొత్త జీవితానికి నాలో ఊపిరులూదావు
నేను నీ వెలుగుగా నీ నీడగా పరివర్తనం చెందాను..

నా అంతరాత్మ పారవశ్యంతో ఆర్తనాదం చేస్తోంది
నాలోని అణువణువూ నిన్ను ప్రేమిస్తోంది..

నీ నుండి ప్రసరించే దేదీప్యమైన తేజస్సు
నా ఎదలో జ్వాలను వెలిగించింది..
అదే నాకు అవని - ఆకాశం..

నా ప్రేమబాణం లక్ష్యానికి చేరువైంది
నేను కరుణాలయంలో ఉన్నా...
నా హృదయం ప్రార్థనాలయమైంది.

రూమీ... సూఫీ కవిత్వం నుండి...
భావానువాదం - ఉపేంద్ర

తడిసిన బొగ్గులతో కుంపటి వెలిగించడం కష్టం. కాని ఒకసారి వెలిగించగలిగితే ఇనుమును కూడా కరిగిస్తుంది. అలాగే భగవంతునిముందు, గురువుముందు ప్రేమ ఉదయిస్తే అది ప్రహ్లాదునిలా భగవంతుని (గురువుని) కరిగిస్తుంది, కలిగిస్తుంది. కాని మన ప్రేమలో లోభం, మోహం, భయం ఇత్యాదులున్నాయి. అందుకని ప్రేమపూర్ణం కాలేము. అంటే మన గురువుగారి ప్రేమలా లేదు. ఇది గుర్తిస్తే మనం ప్రేమలో అట్టి మార్పు కోసం ఆయనను వేడుకోగలం. అడగగలం. – గురుకృప



గురువును తెలుసుకోలేనపుడు ఆయన వద్దకు చేరి కూడా నిష్ప్రయోజనం.





పైకి వెళ్ళి బెడ్ తీసుకువస్తాను" అని చెప్పి పరుగున చుట్ట చుట్టి పరుపు తీసుకువచ్చాను. అయితే స్వప్నంలో పరుపుకు ఉన్న డిజైన్ క్లాత్ చినిగి ఉంది. ఒరిజినల్‌గా అయితే చినిగి లేదు. వెంటనే గురూజీ దాని మీద కూర్చున్నారు. వెంటనే "గురూజీ పరుపు పాతది, తరువాత క్రొత్తది తీసుకువస్తాను" అని అన్నాను.

(1) అప్పుడు గురువుగారు "ఏంటీ ఆపరేషన్ చేసుకోకపోతే చచ్చిపోతావా, మనకు బాబా లేరా"! అని అన్నారు. (2) కుక్క తోక పట్టుకొని గోదారి ఈదుతున్నావు (3) ధ్యానం అది లేకుండా కట్ అయిపోయింది. (4) నేను సత్సంగంలో ఉన్నాను. గురూజీ తన చేయి అథారిటీగా చూపిస్తూ "నేను సత్సంగంలో ఉన్నాను" అన్నారు. (5) కొంతమంది సత్సంగ సభ్యులతో మాట్లాడి, గురూజీ వెళ్ళిపోయారు. మెలకువ వచ్చేసింది. ఇక వాటి అర్థం ఏమిటా అని ఆలోచనలో ఉన్నాను. ఎలా, ఎలా తర్జనభర్జన పడుతున్నాను. ఆఖరికి గురువుగారినే ప్రార్థించాను, నాకు అర్థం అయ్యేటట్లు మీరే చేయాలి ప్రభూ అని. కొన్ని రోజుల తరువాత గురువుగారి దయవలన సమాధానాలు దొరికాయి.

1. కుక్క తోక పట్టి గోదారి ఈదుతున్నావ్ అన్నదానికి

**జ.** బాబా, గురువుగారి మీద విశ్వాసం లేకుండా ఎక్కడ మంచి డాక్టర్ ఉన్నాడు అని వెతుకుతున్నాను. మనకు బాబా ఉన్నారు కదా అని అర్థం.

2. ధ్యానం అది లేకుండా! మధ్యలో కట్ అయిపోయింది.

**జ.** స్థిరమనస్సు లేకుండా ఉంటున్నానని, గురువుమీద విశ్వాసంతో సంతోషంగా ఉండమని.

3. నేను సత్సంగంలో ఉన్నాను. అథారిటీగా చేయి చూపించి నేను సత్సంగంలో ఉన్నాను అని నిర్ధారణగా చెప్పిన దానికి,

**జ.** విశ్వపాలకుడైన గురుదేవులు నా దగ్గరే, నా ఇంట్లో ఉన్నారని అర్థం అయింది. ఇలా గురుదేవులు కంటికి రెప్పలా రక్షించి, కాపాడుతున్నందుకు మీరే జన్మజన్మలకు నా గురువుగా ఉండాలని వారి పాదపద్మములను శరణు వేడుకుంటున్నాను. **(ఇంకాఉంది)** **– భీమిలి'రాజు'**

***నామస్మరణ - తపన :*** *మీరు నిజంగా నిజాయితీగా, హృదయపూర్వకంగా చిత్తశుద్ధితో బాబా సన్నిధిని కోరుకుంటే ఆయనను పిలవండి. దానికి అదొక్కటే మార్గం. పిలవండి, పిలవండి. అప్పుడు ఆ సన్నిధి మీకు లభిస్తుంది. క్రిందటిసారి నేను దీనిని చెప్పినప్పటి నుండి మీరు ఎన్నిగంటలపాటు అలా కూర్చుని బాబాని పిలిచారు? మీ స్థానంలో నేను గనుక ఉంటే కనీసం 8 గం॥ల నుండి 10 గం॥ల పాటు అలా పిలుస్తూ, పిలుస్తూ.. ఉండేవాడిని. "బాబాను పిలవమని, పిలిస్తే బాబా ఇస్తారని" గురువుగారు చెప్పారు. ఆయన ఆ 'హామీ' ఇచ్చారు. కానివ్వండి చేసి చూద్దాం, ఇలా ఆ తపనను పెరగనివ్వండి. మన తపనకు, ఆనందానికి మధ్యలో వచ్చే అడ్డంకులను తొలగిపోనివ్వండి. అప్పుడు మీరు దాన్ని పొందుతారు" నేను చెబుతున్నాను కదా! బాబా ఎవ్వరినీ వదిలిపెట్టరు. ఎవ్వరూ వట్టి చేతులతో తిరిగి వెళ్ళరు. -శ్రీబాబూజీ*



సద్గురువు తారసిల్లడం (లభించడం) మహద్భాగ్యం.

## అంతులేని ప్రేమలో...

## అనంతమైన భావాలు....



మీ ప్రేమ అనంతం...మీ కరుణ అపారం...
మీ మహిమ అసామాన్యం...మీ సన్నిధి ఆనందం...
మీ దర్శనం అదృష్టం...మీ దృష్టి అనుగ్రహం...
మీ పలకరింత మహదానందం...మీ దరహాసం సమ్మోహనం...
మీ సేవ సుకృతము...మీ సామీప్యము మహాభాగ్యము...
మీ విజ్ఞానం అసామాన్యం...మీ ఔదాత్యం అనంతం...
మీ మానవీయత మహోన్నతం...మీ నియమ నిబద్ధత ఆదర్శం...
మీ సత్సంగం కనువిప్పు...మీ సన్నిధి పెనుమార్పు...
మీ శిక్షణ కఠినన్యాయం...మీ రక్షణ వజ్రకవచం...
మీ వాక్కు సత్యం...మీ ఆగ్రహం ధర్మం...
మీ రచన విప్లవం...మీ వచన విలక్షణం...
మీ వర్ణన విశిష్టం...మీ చతురత అద్భుతం...
మీ స్పర్శ స్వాంతన...మీ పలుకరింత మహదానందం...
మీ రచనాశైలి...మార్చును ఆలోచనా సరళి...
మీ పదప్రయోగం...భాషా సద్వినియోగం...
మీ రచనలో యతిప్రాస...భావుకతకు శ్వాస...

## మీ జీవన విధము... సాయిపథము

మీ సుజ్ఞాన దివ్యత్వపు ధవళకాంతుల వెలుగులో...మా హృదయాంధకారం కరిగిపోనీ తండ్రీ!
అఖండ ప్రజ్వలిత మీ అవ్యాజ ప్రేమాగ్నితో, మా హృదిని వెలిగించిన సాయిభక్తి దీపపు వేడిలో...
మా మనో మాలిన్యాలు... మా అహంకార వికారాలు నిర్మూలనమైపోనీ ప్రభూ!

- శేఖర్, చెన్నై



## ఆ రూపం...

### అవని.. ఆకాశం...



నా జీవితారంభం నుండి
నీ మోము చూడాలని పరితపిస్తున్నా...
చివరకు నేటికి నీ మోముని చూశా...

నేను అన్వేషిస్తున్న సౌందర్యాన్ని
ముగ్ధమైన సమ్మోహన రూపాన్ని
అగాధమైన ఆకర్షణగల వదనాన్ని
ఈనాటికి చూశా...

ఈ రోజున నిన్ను తెలుసుకున్నా...
నిన్న నన్ను హీనంగా చూసి నవ్వుకున్నవాళ్ళు
నాలాగా వెదకనందుకు చింతిస్తున్నారు

దివ్యమైన నీ సౌందర్యానికి దిగ్భ్రమ చెందాను..
వేయికళ్ళతో నిన్ను వీక్షించాలని అభిలషిస్తున్నాను

నా హృదయం ఉద్వేగంతో దహించుకుపోయింది
నేనిప్పుడు వీక్షిస్తున్న ముగ్ధమైన సౌందర్యానికై
నా హృదయం ఎప్పుడూ వెదుకుతూనే ఉంది..

దీనిని ఐహికమైన ప్రేమ అని అనడానికి సిగ్గుపడుతున్నా...
దీనిని దైవికమైనదని అనడానికి భగవంతునికి భయపడుతున్నా...